గోలకొండ దినపత్రిక

చందా వివరములు

| | | |
|---|---|---|
| సంవత్సరం | రు. 25-0-0 | 30-0-0 |
| ఆరుమాసములకు | „ 13-0-0 | 15-8-0 |
| మూడు మాసములకు | „ 7-0-0 | 8-0-0 |
| విడివతి ప్రతి | 0-1-4 | |

మేనేజరు
గోలకొండ పత్రిక

తెలంగాణమునుండి వెలువడు ఏకైక జాతీయదినపత్రిక

# గోలకొండ పత్రిక

Regd No. 45 101090 స్థాపితము 1925 సంపాదకుడు:— ఎన్. నరోత్తమరెడ్డి ఎంఏ



ఇండియా యొక్క విఖ్యాత కంటి పరీక్షా నిపుణులగు
దస్తూర్ & సన్స్
వారిచే మీ కళ్లను పరీక్ష చేయించుకొని, మీకు కంటి అద్దముల తయారు చేయించుకొనుడు
DASTUR & Sons
ఆక్సఫోర్డువీధి సికింద్రాబాదు 3.



సంపుటము 5 | 101090 | హైదరాబాదు-దక్కన్ శ. శ. ౧౮౭౩ నందనసామ సం॥ జ్యేష్ఠ బ॥౧౮ (21-6-1952) శనివారము | సంచిక 141


# రుసుములు, మస్రబ్‌ల రద్దుకు త్వరలోనే అసెంబ్లీలో బిల్లు ప్రతిపాదన

## పటేల్ పట్వారీల రద్దుకు గూడా ప్రభుత్వ ఆలోచన

### 1952-53 సంవత్సరానికి 96 లక్షల ఖర్చుకు అసెంబ్లీ ఆమోదం

1952-53 సంవత్సరానికి గాను ఒకకోటి 96 లక్షల రూపాయలకు పైగా గ్రాంట్లు నేడు ఆమోదింపబడినవి.

కోత ప్రతిపాదనకు ముఖ్యమంత్రి సమాధానమిస్తూ, రుసుములు, మస్రబ్‌లు రద్దుచేయడానికి అసెంబ్లీ ముందు సమావేశంలో బిల్లు ప్రతిపాదింపబడగలదని ఈ విధంగా ప్రభుత్వానికి 34 లక్షల 50 వేల రూపాయల వ్యయం తగ్గగలదని అన్నారు.

పటేల్ పట్వారీగిరీల ఆనువంశికంగా ఇచ్చే ఆచారాన్ని రద్దుచేయడానికి బొంబాయి గ్రామాధికారుల రద్దుచట్టం నమూనాపై బిల్లు తయారు చేయబడగలదని వీరు సూచించారు.

హాయిద్రాబాద్, జూన్ 20

భూస్వామ్యం (రు. 1,2241 వేలు) రిజిస్ట్రేషన్ (రు. 368 వేలు) అతిథ్య సంబంధం (రు. 2432 వందలు) ముద్రలు (రు. 5306 వందలు) సాధారణ పరిపాలన (రు. 4763 వందలు) రెవెన్యూశాఖ (రు. 2515 వందలు) లండన్‌లోని ఇండియా హైకమీషనరు సంబంధమైన ఖర్చులు (రు. 167 వందలు) ప్రాంతీయ మరియు రాజకీయ పెన్షన్లు (రు. 2035 వేలు) బాధుల త్రివ్యయం (రు. 1125 వేలు) భారతీయేతర రాష్ట్ర సైన్యాలు (రు. 122250) జాగీరు పరిపాలన (రు. 2625 వందలు) క్రమబద్ధీకరించిన గ్రాంట్లను నేటి అసెంబ్లీ సమావేశంలో ముఖ్య మంత్రి ప్రతిపాదించారు.

ప్రతిపక్షంవారు దాదాపు 23 కోత తీర్మానాలను ప్రతిపాదించారు వీటిలో చాలా భూస్వామ్యానికి సంబంధించినవి.

సివిల్ టీమ్, రుసుములు; దస్తు బందీ, అతిథ్యసంబంధం, మంత్రుల స్టాఫ్, చీఫ్ సెక్రటరీ నియామకం సందర్భంలో అనుసరించే విధానం రెవెన్యూ బోర్డు వ్యవహార క్రమం, వర్షపు త్వమతపాతీక విధానం, సంస్థాన విభజన, ఇంగ్లాండులోని హాయిద్రాబాద్ ఆస్తులు, ప్రాంతీయ మరియు రాజకీయ పెన్షన్లు, భారతీయేతర రాష్ట్ర దళములు జాగీరు పరిపాలన పటేలు పట్వారీలు భూస్వామ్యాయం మొదలగు పెక్కు విషయాలపై కోత తీర్మానాలు చర్చకు రేపాయి.

పార్లమెంటులో ముఖ్యమంత్రి కోత తీర్మానాల ప్రతిపాదించేవారు ఆ విషయాలపైనే మాట్లాడుదురని ఒక్కొక్కరికి అయిదునిముషాల వ్యవధి మాత్రమే లభించగలదని సూచించారు. కాలవ్యవధినుద్దేశించి, స్పీకరు, ముఖ్యమంత్రి సూచనను అంగీకరించవలసి వచ్చింది.

ఏ. రాజ్ రెడ్డి తన కోత ప్రతిపాదనలపై మాట్లాడుతూ రుసుములు. దస్తు బందీలు పాతకాలపు నిరంకుశ వ్యవస్థకు చిహ్నాలని ఇతరులకు వాయిదా వేసిన పేరుకు బాగానే ప్రతిఫలం పొందారని అన్నారు. "గోవాలకు మెటీ వీటిని వెంటనే ఆపివేయాలని సిఫారసు చేస్తుంది. ప్రభుత్వం తన సిఫారసుల ఈ సందర్భంలో అమలు జరిపిన తరువాతనే వాయిదా వేసిన పేరుకు బాగానే ప్రతిఫలం పొందారని అన్నారు. "గోవాలకు మెటీ వీటిని వెంటనే ఆపివేయాలని సిఫారసు చేస్తుంది. ప్రభుత్వం తన సిఫారసుల ఈ సందర్భంలో అమలు జరిపిన తరువాతనే 750 వేలు 195 వందల రూపాయలు మిగలగలదని సూచించింది." ఇట్టి స్థానంలో సాధారణ పరిస్థితులు ఏర్పడిన తర్వాత పరిపరి రాష్ట్రాలనుండి రప్పించబడిన ఉద్యోగులు పంపబడక ఇంకా ఉండడం తగదని రాజ్ రెడ్డిగారు తెలుపుతూ స్వంత పరిపాలన ధనవ్యయానికి హేతువే కాక సమర్థత గంటు పడుతున్నదని అన్నారు. వీరు జిల్లాలలో రిజిస్ట్రేషన్ కార్యాలయాలు సరిగా పనిచేయడం లేదని రిజిస్టరు చేసుకోదలచే వారిని స్టాంపులు అపరిమితంగా ఇబ్బందుల పెడుతున్నారని తెలిపారు.

ప్రభుత్వం ఆతిథ్య సంబంధమైన 2482 వందల రూపాయల ప్రత్యేకించడం అనవసరమని ఇదివరకటి ఖుషామద్ విధానాన్ని పునరుద్ధరిస్తున్నదని ప్రభుత్వం పటేల్ పట్వారీల తొలగించాలని వీరు రైతులు సంక్షేమానికి ఆటంకంగా ఉన్నారని అన్నారు.

శ్రీ. వి. రామారావు గారు రెవెన్యూ పరిపాలనలో విప్లవాత్మకమైన మార్పు లేవీ తీసుకోవటం కౌలుదారీ చట్టాలు రైతులకు లాభదాయకంగా అమలు జరుపబడటం లేదని సూచించారు. భూస్వామ్యాయ విషయాలలో హాయిద్రాబాదు ప్రభుత్వం మద్రాసును "అనుకరించాలని అన్నారు. శ్రీ. శ్రీనివాసరావు శ్రీ పతి రావుగారలు జిల్లాలలో ప్రభుత్వ పరిపాలనను విమర్శించారు. జిల్లాఅధికారులు ఎక్కువ జీతాలను పొందుతున్నా సరిగా పనిచేయడం లేదని వారు భూనివాదాలలో నిష్పాక్షికంగా వ్యవహరించడం లేదని తెలిపారు. జాగీరు పరిపాలనను తుదముట్టించి రెవెన్యూపరిపాలనను పూర్తిగా పునర్నిర్మాణం చేయాలని కోరారు. మరొక సభ్యుడు ప్రభుత్వ శాఖల అధిపతులు మంత్రులకన్నా ఎక్కువ జీతాలను ఎందుకు తీసుకోవాలని ప్రశ్నించారు. హాయిద్రాబాదు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి పరిపాలన రాష్ట్రాల ప్రధాన కార్యదర్శులకన్నా ఎక్కువ వేతనం ఉన్నదని అక్కడ వారికి 12 లేక 14 వందల వేతనమైతే ఇక్కడ 2750 రూపాయల వేతనమని వీరిలాంటి వేతనాలు తగ్గించి పరిపరి రాష్ట్రాల ఉన్నతాధికారులతో సమానంచేయబడాలని కోరారు.

ప్రతిపక్షపుకోత ప్రతిపాదనలలో 14 ఉపసంహరింపబడి మిగతావి వీగిపోయినవి. విమర్శలకు సమాధానమిస్తూ ముఖ్యమంత్రిచెప్పే అసెంబ్లీ సమావేశంలో రుసుముల రద్దుకు ఒక బిల్లు ప్రతిపాదింపబడగలదని తీరవల్ల మస్రబులు గూడా రద్దుకాగలదని సూచించారు. పరిపరి రాష్ట్రాలనుండి పిలిపింపబడిన వారిలో ముగ్గురు కలక్టర్లు ముగ్గురు డిప్యూటి కలక్టర్లు అయిదుగురు తహసిల్దార్లు ఉన్నారని రెవెన్యూశాఖలోని మిగతా సివిల్ టీమ్ ఆయారాష్ట్రాలకు పంపబడినవని వీరుగూడా త్వరలో పంపబడగలరని ఇక ఈ నెలలోనో లేక వచ్చేనెల మొదట్లోనో జరుగగలదని అన్నారు. ప్రభుత్వం పటేల్ పట్వారీగిరీల వంశ పారంపర్యంగా ఇచ్చేవిధానాన్ని రద్దుచేసేవిషయాన్ని తీవ్రంగా ఆలోచిస్తున్నది. దీనికి బొంబాయి రాష్ట్రపు పద్ధతిలో బిల్లు ప్రవేశపెట్టబడగలదు. బి తరగతి రాష్ట్రాలపై కేంద్రానికిగల ప్రత్యేక బాధ్యతనుబట్టి చీఫ్ సెక్రటరీ పోలీస్ ఇన్‌స్పెక్టరు జనరల్ ఉద్యోగాలలో రాష్ట్రప్రభుత్వం కేంద్రంతో సంప్రదించిందని రావు కృష్ణారావుగారు అన్నారు. ప్రభుత్వం లౌకిక విధానాన్ని అనుసరిస్తున్నదని లండన్‌లోని హాయిద్రాబాదు భవనం అమ్మబడగలదని బహుశా దీనిని నిజాం కొనగలరని తెలిపారు.

## కమ్యూనిస్టు రంధ్రాన్వేషణ

### స్టేట్ ఎసెంబ్లీలో శ్రీ రాజలింగం వివరణ

హాయిద్రాబాద్, జూన్ 19

కమ్యూనిస్టు సభ్యులు కావించే విమర్శలకు ప్రధానంగా ప్రాముఖ్యం యివ్వవద్దని నేడు 1952-53 హాయిద్రాబాదు బడ్జెటుపై ప్రసంగిస్తూ కాంగ్రెస్ సభ్యుడు శ్రీ ఎం.ఎస్. రాజలింగం ప్రజాకోరికలను, పి.డి.ఎఫ్ బ్లాక్ మిత్రపక్షంగా మిగిలి వ్యతిరేకూల సహకారాలను కోరారు. కమ్యూనిస్టు విధానపు మూలాన్ని గురించి ప్రస్తావిస్తూ ఆయన అధికారంలోకి వస్తే కర్గం లో రంధ్రాన్వేషణ కావించడమూ అసంతృప్తినిక్కల్లోనున్న తేవడమే వారి పనిఅని అన్నారు. ప్రజల అభివృద్ధికి ప్రభుత్వం ఎంతగా కృషిచేసిన కమ్యూనిస్టులు లేనిపోటికూడా తప్పులు పట్టుకుంటూనేవుంటారు. కాంగ్రెస్ కార్యవర్గులచేతిలో తిరిగినంతమాత్రానే తమనిద్దాంతాన్ని పట్టుకొని కమ్యూనిస్టులు ఓటర్లను మోసగించేందుకు కొందరు స్వార్థపరుల సహకారంతో ఎన్నికల్లో కాంగ్రెస్ కాలించినని చెప్పేవరకుకూడా పోయారు. కనుక ప్రతికూలపక్షాలవారు కమ్యూనిస్టులు మాటలు చెప్పి మోసపోరాదని ఆయన హెచ్చరించారు. కమ్యూనిస్టులు సమీపిరా మరోసారంతో కలవనికూడా ఆయన తెలిపారు.

## డొమిస్టిక్ సైన్సు కాలేజి

హాయిదరాబాదు, జూన్ 20

గతసంవత్సరం 1951 ఆగస్టునెలలో పాంతేతరవృత్తి విద్యా శాఖ వారిచేత ప్రారంభ నడపబడిన డొమిస్టిక్ సైన్సు కాలేజీలో, బాలికల పాఠశాలల్లో బాలికలకు డొమిస్టిక్‌సైన్సు నేర్పు ఉపాధ్యాయులుగా తయారుచేయుటకు మంచి ఇల్లాంద్రుగా తయారగుటకు స్త్రీలకు విద్యనేర్పబడుతుంది.

ఈ కాలేజి సైఫాబాదు ప్రభుత్వ భవనంలోవుంది. ఈ భవనంలో ఇంతకుపూర్వం పశువుల బజారులో బస చూడు ఉండేవారు. కాలేజీలో హాస్టలు రూ. 50,000లతో ఇతర సౌకర్యాలు అమర్చబడ్డాయి. దక్షిణ హిందూ దేశములోనల్లా ఇటువంటి కాలేజి రువ రాష్ట్రంలోనేవుంది. ఇదేమాదిరి న్యూఢిల్లీలోకూడా లేడీ ఇర్విన్ కాలేజి ఒకటివుంది.

డొమిస్టిక్ సైన్సు కోర్సుయిన్నింగుకోర్సు 3 సంవత్సరాలు. తరగతులలో దరిపని చెప్పులవరిగేసు, పాకశాస్త్రం వగైరాలు శిక్షణబడుతాయి. ఈ కాలేజీలో నేర్చుకొన్నవారు, గృహవిద్యలో డిప్లొమా పొందినవారు ప్రభుత్వ విద్యాశాఖలోను, సాంకేతిక వృత్తి విద్యాశాఖలోను ఉద్యోగులుగా నియమించబడుటకు అర్హులుగా ఉంటారు.

## ఇంజనీరింగు కోర్సులు

బి.ఇ. ఓటరుసీటు కోర్సులలో ప్రవేశముకొరకు గాను ముల్కీ సర్టిఫికెట్లు దాఖలుచేయడం అవసరం. ఈ సర్టిఫికెట్లను 1952 జూలై 7వ తేదీలోగా దాఖలు చేయవచ్చును.

ఓటరుసీటుక్లాసులలో ప్రవేశంకొరకు దరఖాస్తులు దాఖలుచేయవచ్చును. ఆఖరుతేదీ 1952 జూన్ 30. అయితే దరఖాస్తులు రోజు 1కి రు. 1 చొప్పున తేలు ఫీజుతోపాటు 1952 జూలై 7వ తేదీవరకు తీసుకోబడుతాయి.

## హైదరాబాద్ అసెంబ్లీ

### ప్రశ్నోత్తరాలు

హాయిద్రాబాదు, జూన్ 20

నీరునీళ్ళ కాలూకాలోని స్కిల్ ప్రాజక్టులో పనిదేసే సూపరువైజర్లందు అవినీతిలదన్న విషయాన్ని మంత్రిగారు ఎరుపరుచారా? అని పి. హెచ్. వెంకటరామారావుగారు చేసినప్రశ్నకు పి. డబ్ల్యు. డి. మంత్రి నవాజ్ జంగ్ యారుజంగ్ లేదని సమాధానమిచ్చారు.

పి. డబ్ల్యు, డి. ఉద్యోగుల అక్రమ ప్రవర్తన సంబంధించిన ఆరోపణ విషయమై మంత్రిగారు కొందరు గ్రామస్తులకు, నీరుపదలనివ్వనివ్వడం విచారం వ్యక్తపరచినదని దీనినిగూర్చి డివిజనల్ ఆఫీసరు విచారణ చేసినాడని రైతులు ఒక రోడ్డును చెడగొడతామనగా స్లుయిస్ మూసి, నివారించినందుకు అతనిని చంపుతామని వారు బెదరించి బటులు తేలిందని తెలిపారు. స్లుయిస్‌మూసి సూపరువైజరుతో తెలుపడం అతను నీళ్ళను ఆపివేయడం జరిగింది. రైతులు సూపరువైజరుతో భిన్నాభిప్రాయం చేసుకొనగా సరిగా ప్రవర్తించలేదు. అతనూ రు సూడెంటులు పెట్టకొన్న దరఖాస్తుపై ఈ పూర్తి సంఘటన విచారింపబడినది.

లైబందీ విషయమై మంత్రిగారు వివరిస్తూ రిజర్వాయర్లలో నీరు తాబీదు నష్టపోయేంతలో పరిమితంగా ఉంటుంది. కోవుప లైబందీ అవసరమని అన్నారు. లైబందీ రెవెన్యూ డిపార్టుమెంటువారిజ పుతారు. నీరుపదలడం పి. డబ్ల్యు. డి. వారికి సంబంధించినది. లైబందీలో చేర్చబడని భూములు పట్టేదార్లు నీటిని అడగడానికి వీలులేదు. నీరుపదలేవిషయమై స్లుయిస్‌మూసకు సంబంధించిన కేసుకాయకు రైతులు నుండి అందినదని విచారింపబడి అతను ఉద్యోగంనుండి తొలగింపబడినాడు. సూపర్‌వైజరు ప్రజలతో సరిగా ప్రవర్తించేలా హెచ్చరింపబడినాడు.

ఇంకొక అనుబంధప్రశ్నకు సూపరువైజరు చెప్పుతో కొట్టబడినటుల సమాచార మందినదని ఈ విషయం విచారణలో వున్నదని పి. డబ్ల్యు. డి. మంత్రి తెలిపారు.

నేటి ప్రశ్నోత్తరాల సమయం శ్వభంగానే ఉండింది. తరువాత గ్రాంటులపై చర్చ ప్రారంభమైనది.

## జర్మనీలో చదువుకు స్కాలర్ షిప్పులు

హాయిద్రాబాదు, జూన్ 20

ఇండో-జర్మన్ పారిశ్రామిక సహకార పథకంక్రింద, జర్మనీలోని విశ్వవిద్యాలయాల్లో పోస్టుగ్రాడ్యుయేటు చదువుకొరకు, ఆర్ట్సు, సైన్సు, వైద్యశాస్త్రాల పాంతేతర సంస్థలలోను, పరిశ్రమల్లోను, శిక్షణ పొందేందుకై స్కాలర్ షిప్పులను పొందదలచిన హిందూదేశపు పరిశీలింపబడిన విశ్వవిద్యాలయాల పట్టభద్రులనుండి దరఖాస్తులు కోరబడుతున్నవి. అయితే ఎన్నుకోబడిన అభ్యర్థులకు వారి చదువులఖర్చులో కనంగా స్కాలరుషిప్పులు ఇవ్వబడుతాయి. మిగిలిన ఖర్చులను అభ్యర్థులుగాని లేక వారిని ప్రోత్సహించి పంపేవారు కాని భరించవలసి ఉంటుంది.

ఇందు విషయమై పూర్తి వివరాలు దరఖాస్తు ఫారాలు హాయిద్రాబాదు ప్రభుత్వ విద్యాశాఖ డిప్యూటీ సెక్రటరీ- స్కాలరుషిప్ శాఖాధి-నుంచి పొందవచ్చును. దరఖాస్తులను పూర్తి 1952 జూన్ 30వ తేదీలోగా పంపవలెను.

## హరిజనుల కష్టాలు గట్టెక్క లేదు

### శ్రీ గంగారాం, ఎం.ఎల్.ఏ. ప్రకటన

హాయిద్రాబాద్, జూన్ 20

శాసన సభ్యుడు శ్రీ గంగారాం (సర్కిల్) నేడొక ప్రకటన చేస్తూ హరిజనుల కష్టాలు యింకనూ తొలగలేదని చెప్పారు.

"రాజ్యాంగం హరిజనులకుఆర్థిక మిచ్చినా ప్రభుత్వ ఉద్యోగాలలో తగినన్ని స్థానాలు హరిజనులకు లభించుటలేదు. ముస్లిములకు ఎక్కువగా ఉద్యోగాలు లభించడం జరుగుచున్నది.

"సాంఘిక సేవా మంత్రి హరిజనులకు ప్రతిపత్తి గనుక సరియైన హరిజనులు తగినంతగా ప్రభుత్వోద్యోగులలో చేరక అప్రమత్తులు అయిన శ్రద్ధవహిస్తారని ఆశిస్తున్నాను"

## అల్వీన్ మెటల్ వర్క్స్ మూసివేత

### కార్మికులు అసభ్యంగా ప్రవర్తించారని ఆరోపణ

హాయిద్రాబాద్, జూన్ 20

బోర్డు ఆఫ్ డైరెక్టర్స్ ఉత్తర్వు మనుసరించి నేటి మధ్యాహ్నం నుండి అల్వీన్ మెటల్ వర్క్స్ అనిర్దేశంగా మూసివేయబడింది.

దాదాపు 112 వందల మంది కార్మికులు దీనిలో పనిచేస్తున్నారు.

ఫ్యాక్టరీని మూసివేయడానికి కారణాల వివరిస్తూ బోర్డు ఆఫ్ డైరెక్టర్స్ నేడు విడుదలచేసిన ప్రకటన ఇలా సూచిస్తున్నది,

"జూన్ 16వ తేదీన అల్వీన్ మెటల్ వర్క్స్ కార్మికులు అక్రమంగా, అసభ్యంగా ప్రవర్తించినందువలన, మేనేజిమెంటువారు ఫ్యాక్టరీ పాంప్రదాయాలను అనుసరించి చేసే ఉత్తర్వులను కార్మికుల సంఘంవారు ఎదిరిస్తుండటం వల్లనూ, అల్వీన్ మెటల్‌వర్క్స్ ఫ్యాక్టరీ డైరెక్టరులు తిరిగి కార్మికులు మేనేజిమెంటు వారి మధ్య సత్సంబంధాలు ఏర్పడేవరకు ఫ్యాక్టరీని మూసివేయ నిర్ణయించారు. ఈ నిర్ణయం జూన్ 20 తేదీ మధ్యాహ్నం నుండి అమలులోకి రాగలదు."

ఈ సంబంధమై ఐ. ఎన్. టి. యు. సి. కార్యాలయంలో విచారణ చేయగా, జూన్ 16 వ తేదీన మేనేజిమెంటు కార్మికులకు కరువు భత్యం ఓవర్‌టైమ్ బకాయిలు 33 వేల వరకు ఇవ్వవలసివున్నది. ఇచ్చుటకు వాగ్దానం చేసినదట. కార్మికులు ఈ నిమిత్తమై ఆరోజు వేచివున్నారు. చీఫ్ పైమ్ కీపరు ఈ సమయంలో కార్మికులలో ఒకరితో చెడుగా ప్రవర్తించడం అమీదట కార్మికులు పోలీసుల పిలిపించి జోక్యాన్ని కలుగచేసుకొన్నవడం జరిగింది.

అధికారికంగా ఈ సంఘటనను గూర్చి ఎట్టి వివరాలు బయటికి రాక్కర్లేదు కాని ఆరోజు కార్మికులు మేనేజిమెంటువారినమప్తిపరచుటలోనూ కార్మికసంఘ) వి. బి. రాజుగారు ఉపన్యసించినారు. ప్రశాంతంగా వ్యవహరించాలని అట్టి వాతావరణంలోనే కార్మిక సమస్యలు పరిష్కరించబడగలవని రాజుగారు సలహా ఇచ్చారు. ఉభయపక్షాల మధ్యగల వివాదాంశాల పరిష్కారానికి రెండు ప్రతినిధులతో కూడిన ఒక కమిటీని ఏర్పాటు చేయుటకు లేబరుమీమనకు మంత్రి గారు ఆదేశించారు. కార్మిక మంత్రి తాలాకోట్‌పై నేను ఆశ్చర్యాన్ని వెలిబుచ్చారు. వీలయినంత త్వరలో ఫ్యాక్టరీ తెరవబడేలా తాను చూడగలనని అన్నారు.

## శ్రీ గారిభట్ల రామకృష్ణ కవిగారి అవధానం

సికింద్రాబాద్, జూన్ 20

నిన్న సాయంత్రం 7 గంటలకు శ్రీ బూర్గుల మహాదేవు ధర్మక్షేత్రం హాలులో శ్రీ గారిభట్ల రామకృష్ణకవి గారు అష్టావధానం చేశారు. అష్టావధానం జరిగిన యీ అష్టావధానం సందర్భంలో కవిగారికి సూత్రపత్ర సందర్శనాంబూల మూల్యాలతో సత్కారం చేయడం జరిగింది.

## ఉప ఎన్నికలకు తేదీల నిర్ణయం

హాయిద్రాబాద్, జూన్ 19

"భారతదేశంలోనే" అన్న రాష్ట్రాలు ఈ సంవత్సరాంతానికి ఎలక్టోరియల్ రోల్స్"ను పునఃపరిశీలించి సిద్ధం చేస్తాయి. 1952వ సంవత్సరం అక్టోబరులోనిలక్ష్యాలతోఈ కొత్త నిర్ణయం ఉండదు." అని అక్టింగ్ ఎలక్షన్ కమీషనరు ఆఫ్ ఇండియా శ్రీ కె.వి. సుందరం విలేకరులతో అన్నారు.

శ్రీసుందరం రెండురోజుల పర్యటనకై నిన్న హాయిద్రాబాద్ వచ్చారు. స్టేట్స్‌లో ఎన్నికల వ్యయం పరిధులను పెంచకోలిపి ఉపఎన్నికల తేదీలను నిర్ణయించడానికి శ్రీ సుందరం వచ్చారు. హాయిద్రాబాదు రాష్ట్రంలో మూడు ఎన్నికల పిటీషన్లు ఉన్నందున వారు ఒకేఎలక్షన్ ట్రిబ్యునల్‌ను నిర్ణయించవలసుతుందన్నారు. ఎన్నికల పిటీషన్లు త్వరగా పరిష్కరించడానికి కాలపరిమితి గల ట్రిబ్యునల్స్‌ను స్థాపించడం భారత ప్రభుత్వ విధానం. కొన్ని రాష్ట్రాలలో ఒకటికంటే ఎక్కువ ట్రిబ్యునల్స్ కావలసి ఉండవచ్చును.

హాయిద్రాబాద్ రాష్ట్రంలో 5 శాసనసభ నియోజకవర్గాల ఉపఎన్నికలలో తేదీలను నిర్ణయించానని, ఆ టైమ్‌టేబిల్‌ను త్వరలో స్థానికప్రభుత్వం ప్రకటిస్తుందని శ్రీ సుందరం అన్నారు.

శ్రీసుందరం నేడు బెంగుళూరుకు బయలుదేరారు. ఆయన ట్రిచీంద్రం, తిరుచునాపల్లి, మధురలనుండా మద్రాసు వెళ్ళి అక్కడనుండి ఆదివారం ఢిల్లీ వెడుతారట.

ధానపభుకు శ్రీ సన్నిధానం సూర్యనారాయణ శాస్త్రిగారు అధ్యక్షత వహించారు. సికింద్రాబాద్ నగరంలోని అవధాన ప్రియులందరూ వచ్చి అవధానాన్ని శ్రద్ధతో ఆలకించారు. సమస్యలు, సమస్యాపూరణ, సమస్యాతరి, నిషిద్ధాక్షరి, గంటలు, చీట్లపేకముక్కలు మొదలైన అవధానాలు గారు నిర్వహించారు. సన్నిధానం సూర్యనారాయణ శాస్త్రిగారు దీనికంటే ప్రసంగిస్తూ అవధాన కవిత్వం పుడుతుంటే ప్రసవ వేదనం పడినట్లు పోల్చిచెప్పి, అందులో ఎక్కువ కవితాసిద్ధికి అవకాశం లేకపోవడం అట్టివాటికి పూనుకొని సమయాన్ని మనస్సును క్లేశపెట్టే కన్న చక్కనికావ్యం వ్రాయబూనుకోడం మేలుగని అభిప్రాయాన్ని వెలిబుచ్చారు.

రాష్ట్రశ్రీ సాహిత్య కళాపీఠం తరఫున జరిగిన యీ అష్టావధానం సందర్భంలో కవిగారికి సూత్రపత్ర సందర్శనాంబూల మూల్యాలతో సత్కారం చేయడం జరిగింది.

## 1951-52 లో ఇండియా వాణిజ్యం

### రు. [illegible] కోట్ల దిగుమతులలో ధాన్యానికే రు. [illegible] కోట్లు

కొత్తఢిల్లీ, జూన్ 20

నేడు పార్లమెంటులో కామర్స్ డిప్యూటీ మంత్రి డి. పి. కర్మార్కర్ నాణ్యతమూలకంగా సమాధానమిస్తూ 1951-52 లో దిగుమతులు 935 కోట్ల రూపాయలవని తెలిపారు. వీనిలో ఆహార ధాన్యాలు 254.44 కోట్ల రూపాయలవి, పెట్రోలియంలు 94.57 కోట్లు, నూలు టెక్స్‌టైల్సు 31.62 కోట్లు, ఆటోమొబాయిల్స్ ఆనుసరీలువిడిభాగాలు 14.71 కోట్లు ఎలక్ట్రిక పాదాలు 10.36 కోట్లు, లోకోమోటివ్‌లు 3.56 కోట్లు పూలు పాలుగ్రి 3.44 కోట్లు, టైర్సు, ట్యూబులు 1.44 కోట్లు, రేడియోలు 0.53 కోట్లు.

ఎక్కువగా 1951-52 లో ఆహార ధాన్యాలు, పత్తి, ఇతర ముడిసరుకులు దిగుమతి చేసుకొనడంవలన 155 కోట్ల రూపాయల కొరత ఎగుమతి దిగుమతి వ్యాపారంలో వచ్చిందని ఈ సంవత్సరము మొదటి మూడునెలలలో మన వాణిజ్యం 83.2 కోట్లని వీనిలో దిగుమతులు 45.3 కోట్లు, ఎగుమతులు 37.9 కోట్లని వీరు తెలిపారు.

## ట్రిగ్వీలీ పర్యటన

న్యూయార్క్, జూన్ 19

సమష్టి రాజ్యసమితి కార్యదర్శి ప్రధాని ఎం. ట్రిగ్వీలీ గతరాత్రి విమానంలో లండన్ బయలుదేరి వెళ్ళారు. ఇది ఆయనకలపెట్టిన యూరప్‌ప్రయాణంలో ప్రథమఘట్టం. ఈ సందర్భంలో ఆయన బెల్జియం, ఫ్రాన్సు, ఆస్ట్రియా దేశాలు సందర్శిస్తారు. జులైలోగా ఆయన హెల్సింకి వెళ్ళి అక్కడ ఒలింపిక్ ఆటల పోటీలను ప్రారంభిస్తారు.


ఆయిల్ ఇంజన్లను కొనండి
తక్కావీ లేక నగదుమీదపోటీధరలలో
మా అన్ని ఎస్. పి. ఇంజనులకు సర్వీసు చేయుటకును, స్పేర్ భాగములను సప్లయి చేయుటకును గ్యారంటీ ఇస్తాము. సంప్రదించండి.
జయమ్స్ ఇంజనీరింగ్ కంపెని
8568, జేమ్స్‌స్ట్రీటు, సికింద్రాబాద్ (దక్కన్)
ఫోను నెం. 7209 గ్రాము: జయంసు.


## జియోలాజికల్ సర్వే

హాయిదరాబాదు, జూన్ 19

హాయిదరాబాదు ప్రభుత్వపురాతనులు, భూగర్భశాస్త్ర సర్వే శాఖవంటి హాయిదరాబాదు భూగర్భశాస్త్ర సర్వేశాఖ చేపుచేయబడి, ఇండియా భూగర్భశాస్త్ర సర్వేక్రింద హాయిదరాబాదు ప్రత్యేక యూనిట్‌గా పని చేస్తున్నది.

ఈ కార్యాలయానికి సంబంధించి ఉత్తరప్రత్యుత్తరాలు పై రాలు హాయిదరాబాదు దక్కన్ 4, హాయిదరాబాదు సర్కిల్ ఏ. సి. గార్డు లోనున్న ఇండియా జియోలాజికల్ సర్వేశాఖ బూపరింటెండింగు జియోలజిస్టుతో జరుపుకోవలెను.

## పశ్చిమ బెంగాల్ స్పీకరు పదవి

కమ్యూనిస్టుపార్టీ అభ్యర్థి పోటీచేస్తాడట

కలకత్తా, జూన్ 18

పశ్చిమ బెంగాల్ శాసనసభా స్పీకర్ ఎన్నికకు కమ్యూనిస్టు పార్టీ తన అభ్యర్థిని ఏర్పాటుచేస్తుందని తెలుస్తున్నది. పశ్చిమబెంగాల్ శాసనసభకమ్యూనిస్టుపార్టీ నిన్న సమావేశమై ప్రతికూలపక్షాలన్నీ సమర్థించేట్లు ఒక అభ్యర్థిని స్పీకర్ పదవికి పోటీకై నిలబెట్టాలని నిర్ధారించింది.

పశ్చిమ బెంగాల్‌లో వాడుకలో ఉన్న ఏకాపక్షలోనైనా పశ్చిమ బెంగాలు శాసనసభ్యులు ప్రవర్తించడానికి గల హక్కులను నక్సలైట్ ఆధిక్యత కలిగిన పత్రికా వ్యవహారానికి మాత్రం బెంగాలీని రాజభాషగా చేయడానికి చర్యలు తీసుకొనేందుకు కూడా యీ సమావేశంలో నిర్ణయించబడింది.

## చిత్తరంజన్ కర్మాగారం

మే నెలాఖరుకు 29 ఇంజన్లు తయారైనవట

న్యూఢిల్లీ, జూన్ 18

ఈ యేడాది మే నెల ఆఖరు కల చిత్తరంజన్ కర్మాగారంలో 29 రైలు యింజన్లుతయారుచేయబడ్డాయని నేడు పార్లమెంటులో ఒక సభ్యుని ప్రశ్నకు సమాధానమిస్తూ రైల్వే మంత్రి శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రి అన్నారు. ఈ కర్మాగారంలో ఏడాదికి 120 ఇంజన్లు తయారుచేసే టార్జెట్ 1955లో గాని అందుకోబడదని కూడ ఆయన అన్నారు.

మరొక ప్రశ్నకు సమాధానమిస్తూ ఆయన మద్రాసు పెరంబూర్‌వద్ద గల ఫ్యాక్టరీలో వైల్వేబోగీలు తయారు చేసేపని ప్రారంభించబడిందని కూడా ఆయన తెలిపారు.

## గొప్పవేలం

లేటా డాక్టర్ భరతన్‌కు చెందిన సోఫాలు, అల్మారీలు, స్నానపు తొట్టెలు, టేక్‌వుడ్ మంచాలు, పారుగుబల్లలు, అద్దాల చట్రాలు, రాగి బాయిలర్ బింక్ సీటితొట్టి, మంచుగడ్డ పెట్టెలు, మోటార్ సైకిళ్ళు, రేడియో, సైకిళ్లు, యింటిపరికరాలు 22-6-52 నాడు వేలం వేయబడును.

శనివారంనాడు వచ్చిచూచుకొనవచ్చును.

ఎస్. హైదర్ బ్రదర్సు

సూర్యంపబడిన ప్రభుత్వ పరియపల్లికు ఆక్షవర్గు, 93 ఎ. ఆక్సుఫర్డువీధి, సికింద్రాబాదు

Khan and sons


అయుర్వేద ఇంజక్షనులు

సమస్తఆయుర్వేదమహామహోపాధ్యాయులు సూచించినవి

ఆంధ్ర దేశపు దత్తమండలములకు.

వెంకటరమణ ఔషధశాల

ఆల్లపల్లి పేజంట్లు కావలయును

వివరములకు వ్రాయుడి లేదా ఆ స్థానమున ఆ స్థానమున వ్రాయండి

వి జె ం ట్లు :-

1. భారతి బుక్కు సెల్లర్సు అండ్ పబ్లిషర్స్, కి. 14- 875 పుతిలివాడి హయిద్రాబాదు. 2. వెంకటేశ్వర చికిత్సాలయం, జనగాం. 3. మారం నర్సయ్యగారు, జనగాం 4. రవ్వా లింగయ్యగారు వరంగల్. 5. పరమాత్మ పార్మసీ బుధిర. 6. ఆదెప్ప శంకరయ్యగారు భువనగిరి. 7. కాకర్ల వెంకటనర్సయ్యగారు సికింద్రాబాదు 8. యామాగాధా కృష్ణగారు సూర్యాపేట. 9. గుప్తా మెడికల్ స్టోర్సు నల్లగొండ, 10. సి.జి. రావు అండ్ సన్సు నల్లగొండ.

గ్లోక్వేం

అన్నిసగలకు గంటలలో గుణము

యం. శ్వర్ కార్పొరేషన్ రాజమండ్రి



# గోలకొండ పత్రిక

సంపాదకులు సం॥ జ్యేష్ఠ బు॥ ౧౪ శనివారము


## ఆహారధాన్యాలపై కంట్రోలు

సుమారు తొమ్మిది సంవత్సరాలకు పూర్వము అమలులోనికి వచ్చిన ఆహారధాన్యాల కంట్రోలుయొక్క సడలింపు భారతదేశములో ప్రారంభమగుట ప్రజామోదాన్ని బడయుచున్నది. ఈ విషయములో మద్రాసు ముఖ్యమంత్రి శ్రీ రాజాజీ యితర రాష్ట్రాలకు మార్గదర్శకులైనారు. మద్రాసు రాష్ట్రములో ఆహారధాన్యాల కంట్రోలు రద్దు కాగానే యితర అన్నిరాష్ట్రాలవారూ విషయాన్ని గురించి ఆలోచించుట ప్రారంభమైనది. మద్రాసువలెనే బీహారు ప్రభుత్వమువారు రేషనింగ్ విధానము రద్దుపరచి ప్రభుత్వ ధాన్య సేకరణ మానివేసినారు. బియ్యము మరియు వడ్లరవాణాపై కొన్ని సామాన్య నిర్బంధాలు మాత్రమే యున్నవి. ఇదే విధముగా మైసూరు ప్రభుత్వమువారు కంట్రోల్సు ఎత్తివేసి, రేషనింగ్ రద్దుపరచి, ఒక్క బెంగుళూరు నగరంలోమాత్రమే రేషనింగ్ అమలులో నుంచుటకు ఆలోచిస్తున్నట్లు తెలియవస్తున్నది. ఆహారధాన్యాలపై కంట్రోలు ఎత్తివేసే విషయములో హయిద్రాబాదు ప్రభుత్వముగూడ ఆలోచిస్తున్నట్లు వెల్లడియైనది.

ఇన్నిదినములనుండి కంట్రోల్సు ఉండుటవలన ప్రజలకు లాభకరిగిలిగినను ప్రజలకు దానిపట్ల సదభిప్రాయ మేర్పడలేదు. కంట్రోల్సుమూలాన ప్రభుత్వోద్యోగులలో అవినీతి అధికమైనది. ఇతరత్రా చట్టబద్ధముగా ప్రవర్తించే ప్రజలు అనివార్యముగా శాసనోల్లంఘనము చేయవలసి వచ్చినది. అధిక లాభాలకు ఆశపడిన వ్యాపారస్తులు చీకటివ్యాపారము నడుపుటకు అవకాశ మేర్పడినది. కంట్రోల్సు తొలగింపబడినయెడల యివన్నియు స్వయముగా అంతరించి పోగలవు. కంట్రోల్సులో జంటగానున్నది ఆహారధాన్యాల సేకరణ. ధాన్య సేకరణలో ప్రభుత్వాధికారులు చాలావరకు కఠినముగానే ప్రవర్తించిరి. స్థానికఅవసరాలను గుర్తించకుండా ధాన్యసేకరణ జరుగుటవల్ల గ్రామీణప్రజల యిబ్బందుల నెదుర్కొనవలసి వచ్చినది. కొన్ని ప్రదేశాలలో పెట్టుబడికి సరిపోనుధాన్యము మిగులనందున వ్యవసాయముగూడ కుంటువడినది. అందుచే కంట్రోల్స్ ఎత్తివేయుటవల్ల అందరికిమించి వ్యవసాయదారులు సంతసించెదరు. హయిద్రాబాద్ స్టేటులో సంవత్సరానికొక క్రొత్త లెవీస్కీము ఆచరణలోనికి వచ్చుటవల్ల వ్యవసాయదారులు ఉత్సాహములో పంటలుపండించుట మానివేసిరి. మూడుమళ్ళతో ప్రారంభమైన లెవీ ఎకరానికి ఎనిమిది మళ్ళవరకు పెరిగినది. ఈ నిర్బంధాలన్నియు దూరము కావలెనని ఎన్నాళ్ళనుండియో ప్రార్థనలు సల్పుచున్న వ్యవసాయదారుల కోర్కెలు ఫలించే సమయమాసన్నమైనట్లు కన్పించుచున్నది.

ఆహారధాన్యాలపై కంట్రోల్సు ఎత్తివేయుటకిది మిక్కిలి అనుకూలమైన సమయము. కేంద్రప్రభుత్వమువద్ద అవసరానికి మించిన స్టాకులున్నవి. హయిద్రాబాద్ స్టేటులో ధాన్య సేకరణ చక్కగానే జరిగినది. ఈ సంవత్సరపు పంటలు సరిగానే యుండునని ఆశించ బడుచున్నది. అంతేగాక సాధారణముగా అన్ని వస్తువులధరలు తగ్గుముఖములోనున్నవి. కంట్రోలు ఎత్తివేసినచో ఆహారధాన్యాల ధరలు విపరీతముగా పెరుగునని చెప్పుటకు వీలులేదు. ధరలు తగ్గిపోయే సూచనలుకూడా లేవు. కంట్రోల్సు ఎత్తివేసి ప్రభుత్వమువారు జాగరూకులై యున్నచో ధరలు యించుమించుగా ప్రస్తుతస్థాయిలోనే వుండే సూచనలున్నవి. మద్రాసురాష్ట్రములో యింతవరకు ఆప్లోద కరమైన సూచనలే కానవస్తున్నవి. ప్రభుత్వమువారు చవక ధాన్యపు డిపోలు నడుపుచుండుటవలన ధరలను కంట్రోలు చేయుట కష్టముకానేరదు. ధాన్యము అధికముగా ఫలించే ప్రాంతాలలోగూడ ప్రభుత్వడిపోలుండుటవల్ల పరిస్థితి అదుపులో నేయున్నది. హయిద్రాబాద్ స్టేటులోగూడ అట్టి పద్ధతినే అవలంబించి కంట్రోల్సు ఎత్తివేయవచ్చును. ఈ విషయములో హైద్రాబాద్ ప్రభుత్వమువారు త్వరగా నిర్ణయము తీసికొనుట మంచిది.

ఆహారధాన్యాలపై కంట్రోల్సు అమలులో నుండుటవల్ల ప్రజలయొక్క ఆంతరంగిక జీవితాలలో ప్రభుత్వము జోక్యము కల్గించుకొనుచున్నట్లు లోచుచున్నది. అందుచే యేవర్గానికి చెందినవారుగూడా కంట్రోల్సుకు అనుకూలురుగా లేరు. కంట్రోల్సువల్ల మన ఆహారసమస్య పరిష్కారము కాలేదు. ఎవరికీ కడుపునిండా తిండి లభించలేదు. కాని విధిలేక కంట్రోల్సు వుంచవలసి వచ్చినది. వానిని తొలగించే అదను యేర్పడినపుడు వెనుకంజవేయరాదు. కంట్రోల్సు ఎత్తివేసిన తరువాత అచ్చటచ్చట ధరలు కొంత పెరిగితే పెరుగవచ్చును. దీనివల్ల ప్రజలుగాని, ప్రభుత్వముగాని గాభరా పడవలసిన అవసరములేదు. ధరలను అదుపులోవుంచే శక్తి ప్రభుత్వానికున్నది. జరిగినన్ని స్థానాలు ప్రభుత్వంవద్ద నున్నవి.

## పార్లమెంటు సభ్యులు

లాబీల్లోకి వెళ్ళడాన్ని గూర్చి డిప్యూటీ స్పీకర్ మందలింపు

న్యూఢిల్లీ, జూన్ 19

ప్రశ్నోత్తరాల సమయం పిమ్మట పార్లమెంటు భవనంనుండి సభ్యులు చాలామంది లేచిపోయే అలవాటును ఖండిస్తూ డిప్యూటీ స్పీకర్ అనంతశయనయ్యంగార్ నేడు మందలించారు.

కొన్ని తీర్మానాలు ప్రతిపాదించదలిచిన అనేకమంది సభ్యులు సమయానికి లేక తర్వాతవచ్చి తమ ప్రతిపాదనలను సూచించనీ మనవలసిందిగా కోరడంతో డిప్యూటీ స్పీకర్ అలా మందలించడం జరిగింది.

ఆయన ఇలా అన్నారు:

"గౌరవ సభ్యులు ప్రశ్నోత్తరాల సమయం పిమ్మట వెంటనే లాబీల్లోకి వెళ్ళడం ఏమంత బాగుండలేదు. ఎన్నికల్లో తీవ్రంగా పోటీపడి, లక్షలుఖర్చుపెట్టి, వేలాదిమైళ్ళు ప్రయాణం చేసి యిక్కడికి వచ్చారు. మరిపార్లమెంటు కార్యక్రమంలో పాల్గొనకుండా లాబీల్లో కూర్చుంటే లాభమేమిటి? వాళ్ళు వాళ్ళ నియోజకవర్గాల లాభంకొరకు గాను ఏ సభ్యుడు ఎంతసేపు పార్లమెంటు భవనంలో ఉన్నదీ గుర్తించబడాలని స్పీకర్‌కు నేను సూచన చేయాల్సివస్తుంది."

ఎన్. ఎస్. మోర్ వారు ఎంతసేపుఉంటే అంతసేపటికి తగిన జీతమే యివ్వవచ్చు.

డిప్యూటీ స్పీకర్: అవసరమైతే అదీ జరుగుతుంది.

బాబూరాం నారాయణసింగ్: మరి మంత్రులెందుకు హాజరుకావడంలేదు?

డిప్యూటీ స్పీకర్: వారికి యితర పనులుంటాయి. గౌరవసభ్యులకు వేరే పనిలేదు.

## గృహనిర్మాణ సమస్య

కేంద్ర, ప్రాంతీయ సంఘాల ఏర్పాటుకు ప్రభుత్వ తలంపు

న్యూఢిల్లీ, జూన్ 19

కేంద్ర, ప్రాంతీయ గృహనిర్మాణ సంఘాల్ని ఏర్పాటుచేసి గృహసమస్య పరిష్కారానికై విభిన్న పక్షాల వారికి బాధ్యతను అప్పజెప్పేందుకు వీలుగా ప్రభుత్వం ఒక బిల్లును ప్రవేశపెట్టనున్నదని హౌసింగ్, సప్లయ్ మంత్రి సర్దార్ స్వర్ణసింగ్ నేడు పార్లమెంటులో ప్రకటించాడు.

హౌసింగ్ శాఖ గ్రాంటుపై జరిగిన చర్చకు ఆతడు సమాధానమిస్తూ గృహసమస్య విషయంలో ప్రభుత్వపు బాధ్యత ఎక్కువ కానిపక్షంలో బాధ్యత అంతకన్నా ఎక్కువైనదనీ, మధ్యతరగతి ఆదాయం కలవారికి స్థలాలు, పరికరాలు మున్నగునవి సంపాదించడంలోను ఆర్థిక సహాయం చేయడంలోను, ప్రభుత్వం సహకరిస్తుంది గాని యీ ఉద్యమం సఫలం కావాలంటే ప్రజల్లో ఉత్సాహస్ఫూర్తులు ఎక్కువ అవసరమనీ అన్నాడు.

## బొంబాయిలోని తెలుగు వారు

కామాటీ లనుపదానికి తీవ్ర నిరసన

బొంబాయి, జూన్ 19

ఆంధ్రకాంగ్రెస్ కార్యవ్యవహారంలో బొంబాయిలోని కొందరు తెలుగువారిని కామాటీలని వ్యవహరించుచున్నందుకు నిరసన తెలుపుతూ, అలాపిలవడంతను పురా సంస్కృతిపైన దెబ్బతీసినట్లు కాగలదని బొంబాయిలోని తెలుగు వారు ప్రభుత్వానికి తమ ఆక్షేపణను తెలిపారు.

పదివేల మంది సంతకాలు చేసినఒక మెమోరాండాన్ని వీరు సున్నిపాలిటీకి అందజేస్తూ తెలుగువారు నివసించే ప్రాంతాన్ని కామాటిపురా అనిపిలిచే బదులు వేరు గౌరవనీయమైన పదంతో పిలవడం బాగుంటుందని కోరారు.

## రాయలసీమలో నిలిపిన సైనిక యింజనీర్ కంపెనీలు

న్యూఢిల్లీ, జూన్ 20

ఇటీవలగా రాయలసీమనుండి ఉపసంహరింపబడిన మూడు సైనిక యింజనీర్ కంపెనీలు ప్రస్తుతానికివుద్రాసులో నిలుపవలసిందిగా కోరబడినట్లు తెలుస్తున్నది.

ఆప బాబాల్లో యీ యింజనీర్ కంపెనీలు 134 బాధితులను లోతు కు త్రవ్వాయి. వీటివల్ల కడప, కర్నూల్, చిత్తూర్, అనంతపురం జిల్లాల్లో నీటి వసతులు జరుగబడగలవు.

## టీ సప్లయిచేసే యంత్రం

మద్రాసు, జూన్ 20

నికెల్ అణాణాలెంపేస్తే టీ సప్లయిఅయ్యే ఒక యంత్రం అన్నపూర్ణా కాఫీ కియాలో సెంట్రల్‌టీబోర్డు వారు ఏర్పాటుచేశారు. ఈ యంత్రం విద్యుచ్ఛక్తివల్ల నడుస్తుంది.

యంత్రంలోగల పెద్ద తొట్టిలో టీ నింపబడి ఉంటుంది. యంత్రానికిగల రంధ్రంగుండా నికెల్ అణాణాలెంపడవేయగానే కప్పులో టీ నింపబడి బయటకు వస్తుంది.

ఇందులోలాగే మరిన్ని యంత్రాలు ఏర్పాటు కావడం యిదే ప్రథమం.

## అంటువ్యాధుల నివేదిక

హయిద్రాబాద్, జూన్ 19

హయిద్రాబాద్‌లో ఈ నెలలో ప్లేగువ్యాధి సంభవించలేదు. హయిద్రాబాదు పట్టణంలోను, అంటువ్యాధులు సంభవిస్తూండే జిల్లాల్లోనూ యథాప్రకారం నివారణ చర్యలు తీసుకోబడ్డాయి.

ఈ నెలలో కలరావ్యాధి చాలా తక్కువగా ఉంది. గత సంవత్సరం ఇదే నెలలో 745 మంది కలరా రోగులకుగాను 395 మందిన్నీ, గత మాసంలో 232 మందికిగాను 126 మందిన్నీ మరణించగా ఈ నెలలో మాత్రం 77 మందికిగాను 33 మందిమాత్రమే కలరావల్ల మరణించినట్లు తెలుస్తున్నది. వరంగల్, నల్లగొండజిల్లాల్లో కలరా వున్నట్లు తెలియవచ్చింది. కలరాగల ప్రాంతాల్లో అవసరమైన నివారణ చర్యలన్నీ తీసుకోబడ్డాయి.

గత సంవత్సరం మేనెలలో 188 మందికిగాను 73 మందీ, గత మాసంలో 115 మందికిగాను 25 మందీ, ఈ నెలలో 115 మందికిగాను 16 మంది భూకూచికంవల్ల మరణించినట్లు తెలియవచ్చింది. వీరు, కరీంనగర్, వరంగల్, నల్లగొండజిల్లాల్లో సంభవించినట్లు తెలియవచ్చింది. కాస్త మంతటా నూనిమందు ఇవ్వబడుతున్నది.

లింగంపల్లి అంటువ్యాధుల దవాఖానాలో డిఫ్తీరియారోగులు 9 మంది, ఎంటరిక్ ఫీవర్‌రోగి ఒకడు చేర్చబడ్డారు. ఎంటరిక్ ఫీవర్‌రోగి హైదరాబాదు ఉస్మానియా దవాఖానాలో చికిత్స చేయబడ్డాడు.

## క్లిర్లోస్కర్ కంపెనీ

50 వంతులు పనివారి తీసివేత

బొంబాయి, జూన్ 19

వ్యవసాయిక పరికరాల ప్రముఖ ఉత్పత్తి సంస్థ కిర్లోస్కర్ 5 వర్క్సు నుండి దాదాపు 50 వంతుల మంది కార్మికుల్ని యీనెల 17వ తేదీనుండి ఉద్యోగాలనుండి తొలగిస్తూ జనరల్ మేనేజరు శంకరరావు కిర్లోస్కరు ప్రకటించాడు. జూన్ 30 నుండి ఫ్యాక్టరీ పనిగంటలు రోజుకు ఒకగంట తగ్గించబడగలదనుగూడా ఆయన అన్నాడు.

వ్యవసాయిక పరికరాల వాణిజ్యంలో ప్రతిష్టంభన ఏర్పడినందున యీ చర్యలు తీసుకోక తప్పిందికాదని కిర్లోస్కరు అన్నాడు.

## బెల్గాం సత్యాగ్రహం ఆపుదల

కార్యక్రమం నడిపే వలంటీరు దొరకక నగర సోషలిస్టు పార్టీ చర్య

బెల్గాం, జూన్ 19

బెల్గాంలో సాగుతున్న సోషలిస్టు సత్యాగ్రహాన్ని నగర సోషలిస్టు పార్టీ నిరవధికంగా, తాత్కాలికంగా ఆపివేసింది.

నిన్న సత్యాగ్రహాన్ని విజయవంతం చేయడానికి కార్యక్రమాన్ని నిర్వహించడానికి అవసరమున్న వీరుడువలంటీర్లుకూడా లేకపోయినందున యీ ఆపుదల అవసరమైంది.

గతవారంలో వీరుడుసత్యాగ్రహులు గల రెండుజట్లు అరెస్టు అయ్యాయి.

# 4 మిలియన్ టన్నుల బియ్యం సప్లయ్

## బర్మా సంసిద్ధత

బొంబాయి, జూన్ 20

బర్మాకు ఏడాదికి మిగిలే 4 మిలియన్ టన్నుల బియ్యాన్ని భారతదేశానికి సప్లయి చేయడానికి బర్మా ప్రభుత్వం సిద్ధంగా ఉందని బర్మా ప్రధాని పార్లమెంటరీ కార్యదర్శి యు. క్యిన్ సా నేడు వెల్లడించాడు.

యు క్యిన్ సా బర్మా ప్రతినిధి వర్గ నాయకుడుగా భారతదేశానికివచ్చాడు. అతడు నేడిక్కడ పత్రికావిలేఖరులతో మాట్లాడుతూ యిలా తెలిపాడు:-

"అధిక ఎక్కువ బియ్యం అవసరమున్నదో లేదో తెల్సుకోవాల్సిన పని భారత దేశానిది. కావాలంటే బర్మా దేశంలోని మిగులు బియ్యాన్నంతా సప్లయి చేయడానికి కూడా సిద్ధంగా ఉన్నాం. బియ్యంసప్లయి విషయంలో ఏదేశానికి లేని ప్రాధాన్యం భారతదేశానికి యివ్వబడగలదు. ప్రస్తుతం బర్మానుండి సిలోన్, బ్రిటన్, ఇండోనీషియాలకు బియ్యం ఎగుమతి కావలసి ఉన్నప్పటికీ భారతదేశానికే ప్రాధాన్యం యివ్వబడుతుంది.

బర్మా సప్లయి చేసే బియ్యానికి ఇండియా వేరేధనరూపంలో ధరకు డబ్బు యివ్వక పోయినా యిదివరలో భారతదేశం నుండి బర్మా తీసుకున్న పెద్దపెద్ద అప్పులకు సర్దుబాటు చేసుకోవచ్చును. బర్మా భారతదేశాలు పొరుగుదేశాలు గనుక ఎక్కువ సహకార సహృద్భావాలు అవసరం.

బర్మాప్రభుత్వం తీసుకున్న అప్పును తిరిగి యివ్వచేయవలసిందిగా ఇండియా ఎన్నడూ బలవంతపెట్టలేదు. బర్మా పట్ల ఇండియా ఎంతో ఔదార్యాన్ని చూపింది. భారత దేశంలో ఆహార సమస్య తీవ్రతను బర్మా ప్రభుత్వం గుర్తించింది- అందువల్ల చేతనైనంతా సహాయపడడానికి మేము సిద్ధంగా ఉన్నాం."

ఇండియా బర్మా దేశాల మధ్య మరింత స్నేహ బంధం ఉన్నట్లయితే ఇండియా ఆహార సమస్య పరిష్కారం కాగలదని యు. క్యిన్ సా అభిప్రాయాన్ని వెలిబుచ్చాడు. భారతదేశం బియ్యాన్ని కావాలనుకుంటున్నట్లయితే కేవలం దీనిని తగ్గించుకొని బియ్యం నిర్యాతి సమితి బర్మానుండి హెచ్చించుకోవచ్చునని ఆతడు సూచించాడు.

జనము, జనపనారత్రాడు 20కోట్ల విలువగలంతవస్తువును బర్మా, ఇండోనీషియా నుండి దిగుమతి కావించుకుంటున్నదని కూడా ఆతడు తెలిపాడు.

## 'అమ్మకపు పన్ను తగ్గించాలి"

గిండలు విత్తనాల వర్తక సంఘ అభ్యర్థన

హయిద్రాబాద్, జూన్ 19

హయిద్రాబాద్ స్టేట్ గ్రెయిన్ అండ్ సీడ్స్ వ్యాపారుల సంఘం వారు ముఖ్యమంత్రికి, ఆర్థిక మంత్రికి ఒక టెలిగ్రాం యిస్తూ ఎగుమతులపై సర్‌చార్జి ఉండడాన్ని వ్యతిరేకించారు- యిటీవల ధరల తగ్గుదలకుతోడు ప్రభుత్వం వారి ఈ నిర్ణయం తమకు చాల కష్టంగా ఉందని చెప్పారు. హయిద్రాబాద్ ప్రభుత్వం వారు అమ్మకపు పన్ను తగ్గించడానికి బదులు హెచ్చిస్తున్నదని, అమ్మకపు పన్ను తగ్గుదల జరుగకుంటే అసంతృప్తిలోనున్న వర్తకులు అన్యాయమైన పన్నులు విధింపులపై తీవ్రమైన వ్యతిరేక చర్య గైకొంటారని ఈ టెలిగ్రాం పేర్కొన్నది.

## సాంఘిక సేవామహాసభకు సహాయం

హయిద్రాబాదు, జూన్ 19

భారత సాంఘిక సేవా మహాసభ సహాయార్థం భవనము నిర్మించేందుకై భారత సాంఘిక సేవా మహాసభ హయిదరాబాదు శాఖ ఆధ్వర్యాన బషీర్‌బాగులోని రెడీ హైదరాబాద్‌లో 1952 జూన్ 26,28 తేదీలో సంగీత అనే నాటకం, ఇతర వినోద కార్యక్రమాలు ప్రదర్శింపబడుతాయి.

జూన్ 26 తేదీన జరుపబడు ప్రదర్శనానికి టిక్కెట్ల రేట్లు:- రూ. 10, 5, 3, 2 లు. జూన్ 28 వ తేదీన శ్రీలక్ష్మి మాత్రమే ప్రదర్శింపుతుంది. టిక్కెట్ల రేట్లు:- రూ. 3, 2, 1 లు.

## సత్యాగ్రహుల కాలినడక యాత్ర

బొంబాయి నుండి పూనాకు 41మందిసోషలిస్టుల ప్రయాణం

బొంబాయి, జూన్ 19

పూనాలో 25వ తేదీన బొంబాయి శాసనసభముందు సత్యాగ్రహం జరిపి ఒక మెమోరాండాన్ని అందజేసేనిమిత్తం 41మంది సోషలిస్టు సత్యాగ్రహులు బొంబాయినుండి కాలినడకన ప్రయాణమై బయలుదేరారు. ప్రఖ్యాత సోషలిస్టు ట్రేడ్ యూనియన్ నాయకుడు సీటరుఆల్వస్సు మెమోరాండాన్ని ప్రభుత్వాని కందజేసే నిమిత్తం సత్యాగ్రహులతో బయలు దేరాడు. ఈతడు అనారోగ్యంవల్ల 120మైళ్ళు కాలినడకన నడువకపోవచ్చు. సత్యాగ్రహులుమాత్రం రోజుకు దాదాపు 25మైళ్ళ చొప్పున నడిచి 25వ తేదీఉదయానికి పూనా చేరుకుంటారు.

సోషలిస్టుపార్టీ కార్యకర్త అశోక మెహతాకూడ బొంబాయినగర పరిసరాలవరకు వచ్చి సత్యాగ్రహాన్ని సాగనంపాడు.

## రాబట్టబడిన ఆదాయపు పన్ను

30 లక్షల ఖర్చుతో 19_28 కోట్లకు 4 73 కోట్లు మాత్రం

న్యూఢిల్లీ, జూన్ 19

నేడు పార్లమెంటులో ఒకప్రశ్నకు సమాధానమిస్తూ ఆదాయపు పన్ను పరిశోధక సమితి ద్వారా రాబట్టబడిన ఆదాయపు పన్ను దాదాపు 4-73 కోట్లు ఉందనీ, అసలు రాబట్టవలసిన పన్ను అంచనా 19-28 కోట్లనీ మార్చి 31 వరకు ఆదాయపు పన్ను పరిశోధక సమితి కొరకు 30 లక్షలు ఖర్చుయిందనీ ఆర్థికశాఖ సహాయ మంత్రి శ్రీ త్యాగి తెలిపారు. ప్రస్తుతపు ఉత్తర్వుల ప్రకారం ఆదాయపుపన్ను పరిశోధకసమితి 1952 డిశంబరు వరకు ఉండగలదనీ, ఆపిమ్మట అది పనిచేయడం విషయం ఆలోచనలో ఉందనీ శ్రీ త్యాగి అన్నారు. 813 కేసులు యింకా పరిశోధక సమితి ముందున్నాయట.

## పోలీసు ఖర్చు తగ్గించాలి

బడ్జెటుపై శ్రీమతి రాజమణిదేవి ప్రసంగం

హయిదరాబాద్, జూన్ 19

శ్రీమతి రాజమణిదేవి కృష్ణమూర్తి (నిమ్నజాతుల సమాఖ్య) బడ్జెటు చర్చలలో మాట్లాడుచు గ్రామస్థుల పరిస్థితులను అభివృద్ధి చేయాలన్నారు. "రాష్ట్రమంతటా గ్రామాలను బాగు చేయాలి. పోలీసు ఖర్చులో రెండు కోట్ల రూపాయలు తగ్గించి ఈ డబ్బు గ్రామాభివృద్ధికి వినియోగించాలి మంచి గ్రామాలు, సంతృప్తికరంగా ఉన్న యెడల న్యాయాన్ని వ్యతిరేకించే శక్తులు విజృంభించవు.

"చాలమంది అమాయక గ్రామస్తులు పోలీసుల జోక్యం వలన కష్టాలకు లోనయ్యారు. పోలీసు చాల నక్రమంగా వర్తించాలి.

"తెలంగాణా విషయమై అసలు కారణాన్ని తొలగించక పోయినచో యిబ్బంది కొనసాగుతునే ఉంటుంది. ప్రభుత్వం ఉన్నభూమినంతను గ్రామస్తులకు పంచిపెట్టి జమీందార్లు, జాగీర్దార్లకు స్వస్తి చెప్పవలెను.

"ప్రజలకు పాఠశాలలు, వైద్యాలయాలు, గృహ వసతి మున్నగు సదుపాయాలు చేయాలి."

## ఇండియన్ నేషనల్ కిసాన్ కాంగ్రెసు గుర్తింపు

హయిద్రాబాద్, జూన్ 19

ఐ.ఎన్.టి.యు.సి హయిద్రాబాదు శాఖవారు వెలికితీసిన ఇండియన్ నేషనల్ కిసాన్ కాంగ్రెస్‌ను న్యూఢిల్లీలోని కేంద్ర ఐ.ఎన్.టి.యు.సి. కార్యాలయం గుర్తించింది. భారత ట్రేడ్ యూనియన్ కాంగ్రెసు కార్యదర్శి ఒకజాబు బ్రహ్మస్తూ రైతులపక్షమే గార్థం తగిన రెజిస్ట్రేషన్ చేస్తామన్నారు. ఐ.ఎన్.టి.యు.సి. హయిద్రాబాదుశాఖవారు తక్షణ సహకారం అన్ని జిల్లాలలో శాఖలు స్థాపించడానికి ప్రయత్నిస్తున్నారు.

## బడ్జెటుపై చర్చలు

హైద్రాబాద్, జూన్ 19

"శ్రీ ఎల్. ఆర్. గౌడ (కాంగ్రెసు) మాట్లాడుతూ మైనూరు, తిరువాన్కూర్- కొచ్చిన్ స్టేట్‌లు ఎక్కువగా ఆర్థిక సహాయాన్ని పొందుతుండగా హయిద్రాబాదు అవసరాలను, విస్మరించ వలసిన అవసరం లేదు. భారతప్రభుత్వం సహాయానికి అంగీకరించకపోతే మంత్రివర్గం రాజీనామా చేయడానికి సంసిద్ధంగా ఉండాలి." అని చెబుతుండగా ప్రతిపక్షాలనుండి హర్షధ్వానాలు మిన 2 మాట్లాయి.

శ్రీ రాజారెడ్డి (పి. డి. యఫ్.) మాట్లాడుచు బడ్జెటు నిర్మాణంలో సరియైనవని, సామాన్య మానవుల కష్టాలను తొలగించడానికి వీమీ ప్రయత్నం కనబడదని బడ్జెటును విమర్శించారు.

"బీదప్రజలకంటె జాగీర్దార్లు, ధనికుల యొక్క క్షేమాన్నే ప్రభుత్వం చూస్తున్నది. నిరుద్యోగం రోజురోజుకు అభివృద్ధి చెందుతున్నది. మూసివేయబడిన పరిశ్రమల విషయం శ్రద్ధ వహించకపోతే నిరుద్యోగం మరింత పెచ్చు పెరిగిపోతుంది"

శ్రీ ఉదయరావు పాటిల్ (పీజంట్సు అండ్ వర్కర్లపార్టీ) మాట్లాడుచు నిజాం యిచ్చే భరణం ఆపు చేయడమే గాక 1950 నుండి అతని కిచ్చివైకము. 2 కోట్ల 14 లక్షల మార్పు లేదన్నారు. సామాన్య మానవునికి ఉపయోగం కాని విషయాలపై ఎక్కువగా ఖర్చుపెట్టే పాత ధోరణే ఉంది. రాజ్యాంగం దానిని, దీనిని అంగీకరించడమే అంతంత గొప్పపని. కొలాసుగుణ్యంగా అది మారుతూ ఉండాలి.

"కేంద్ర ప్రభుత్వం యిచ్చే ఆర్థిక సహాయంలో చాలాభాగంనిజాంకిచ్చే భరణానికి వినియోగ పడుతున్నది. నిజాంకు యిచ్చే భరణం ఆపి కేంద్రం నుండి యింకా ఎక్కువ సహాయాన్ని పొందాలి" అన్నారు.

శ్రీ కె. రామారావు (సోషలిస్టు) మాట్లాడుచు రాష్ట్రప్రజల సమస్యలు అలానే ఉండిపోయి, రూపాయిలను తీసుకొని దానిని జాతి పునర్నిర్మాణ కార్యక్రమాలకు వినియోగించాలని చెప్పారు.

## రెండవ జట్టు సత్యాగ్రహులు

నేటికి మొత్తం అరెస్టయిన ఆహార సత్యాగ్రహుల సంఖ్య 11

హయిద్రాబాద్. జూన్ 19

శ్రీ యు॥ శేషాద్రిగారి నాయకత్వంలో నేటి సాయింత్రం నాంపల్లి గోదాముల వద్దకువెళ్ళిన ఆహారసత్యాగ్రహుల రెండవ జట్టును పోలీసులు అరెస్టుచేశారు.

ఈ సత్యాగ్రహులు ఆబిడ్‌రోడ్ నుండి ఆహారధాన్యాల ధరలను తగ్గించాలి" "సత్యాగ్రహం విజయం వంతమవ్వాలి" మున్నగు నినాదములతో బయలుదేరారు.

అరెస్టయిన సత్యాగ్రహులలో శ్రీయుతులు బహదూర్ సింగ్, రామచంద్ర, ఈశ్వరయ్య, వెంటయ్య, జగత్ ప్రసాద్ గారలున్నారు. మొన్న సిటీ సోషలిస్టుపార్టీ సహాయకార్యదర్శి శ్రీ ఎస్. ఆర్. అంబియాల్ నాయకత్వంలో మొత్తము ఐదుగురు అరెస్టు అయినారు. నేడు శ్రీ యు. శేషాద్రిగారి నాయకత్వంలో మొత్తం ఆరుగురు అరెస్టయినారు.

మొన్నటి సత్యాగ్రహంలో ప్రజలు ఎక్కువగా పాల్గొన్నారు- సత్యాగ్రహులు వెంట వారి పూనుభూతి పరులు పెద్దగా నిండిపోవునట్లు అనేక నినాదాలతో గోదాములను చేరారు.

# గ్రామవార్తలు

## అఖిల భారత సర్వోదయ సమ్మేళనం వివరాలు

మహబూబ్‌నగర్, జూన్ 20

మహబూబ్‌నగరంనుండి ఎల్. శ్రీనివాసరావు, సురభిశర్మగార్లు (సర్వోదయ సేవకులు) యిలా వ్రాస్తున్నారు: అఖిలభారత సర్వోదయ సమ్మేళనం హైదరాబాద్ సర్వోదయ కార్యకర్తల ఆధ్వర్యంలో జరుపుటకు నిర్ణయించినదనీ, ఇందులకు ఎంపికైన కార్యకర్తలలో ఒక ఆహ్వానపత్రికను పంపియున్నారు. మే నెల 30వ తేదీలందు సమ్మేళనము జరుగుటకు నిర్ణయించబడినది. అందుకు రూ. (9000) తొమ్మిదివేల రూపాయల బడ్జెట్ నిర్ణయించి ఆహ్వాన సంఘము దీనికొరకు పనులలోనూ, ద్రవ్య సేకరణలోనూ, ప్రజల సహకారం, చందాలు ప్రోగు చేయబడియుండెను. ఇంత మొత్తము సేకరించుటకు మేము అసమర్థులమని యెంతమ. తర్వాత ఎంతవరకు ప్రోగు చేయబడినదో స్పష్టముగా తెలియ లేదు. తీసికొన్న ప్రజలలో అధికులు కలుగచేసుకున్న వి. వర్షకారణమున సమావేశములు జరుగకపోవుట వలన ఇందులకు ఈ దక్షయజ్ఞమును గూర్చిన వివరములు చెంతుటకు పత్రికాముఖమున ప్రకటించుట అవసరమని భావిస్తున్నాము.

ఈ ప్రత్యేకమైన బ్యాంకులో భద్రపరచి తెలిసి సమావేశము జరిగినప్పుడు తీసికొనిపోవలసియున్నది.

## 'నల్గొండ జర్నలిస్టుల యూనియన్'

నల్గొండ, జూన్ 19

నల్గొండలో యిక్కడ జర్నలిస్టుల సమావేశం జరిగింది. అందులో ఈ క్రింది కార్యవర్గంతో "నల్గొండ జర్నలిస్టులయూనియన్" స్థాపించారు. స్వరాజ్య వారపత్రిక సంపాదకులు శ్రీ పి. పి. రెడ్డి (అధ్యక్షులు), శ్రీ ఎం. శ్రీ, జనాల్కారు (కార్యదర్శి). శ్రీయుతులు ఎం. వి. చలపతి, వీరన్న, పి. డి. శివారి, కళ్యాలాల్ [illegible] సభ్యులు.

## పాఠశాల భవనాలకు ప్రారంభోత్సవం

మహబూబాబాద్, జూన్ 18

జూన్ 15వతేదీన డివిజనల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ స్కూల్స్ శ్రీ ఎన్. పార్థసారథి గారు మల్లంపేట, కంటాయిపాలెంలలో స్కూల్ భవనాలకు ప్రారంభోత్సవం చేశారు. మహబూబాబాద్ తాలూకా సర్కిల్ లో యిప్పుడున్న పాఠశాల భవన అభివృద్ధికి కొంత స్థానం కేటాయించారు.

డివిజనల్ ఇన్స్పెక్టర్ గారికి గ్రామ ప్రజలు ఘనస్వాగతం యిచ్చారు. డివిజనల్ ఇన్స్పెక్టర్ గారు మాట్లాడుచు విద్యాభివృద్ధికి ప్రభుత్వంతో సంపూర్ణంగా సహకరించాలని ఉద్ఘాటించారు.

జిల్లా "స్కూల్స్ ఇన్స్పెక్టర్" శ్రీ కృష్ణారెడ్డి (వరంగల్), డిప్యూటీ ఇన్స్పెక్టర్ సీతారామయ్య మాట్లాడారు.

## గజ్వేల్‌లో ఆస్తి పన్ను

గజ్వేల్, జూన్ 18

గజ్వేలు పట్టణ మునిసిపాలిటీ అధికారులు ఇళ్లు, భూములపై వచ్చే పాలీనా కి గాను మొత్తంపై రూపాయి ఒక్కటికి రెండణాల చొప్పున ఆస్తి పన్ను వసూలుకుగాను జరీబాలో పన్నువుంచబడిన తేదీ నుంచి ఒక నెలరోజులతర్వాత విధింపవలసినదిగా నిజాం రాజ వర్గీయులు మంజూరు చేశారు.

## మంథెన్నలో హైస్కూలు

మంథెన, జూన్ 20

శ్రీ జి. శ్రీరాములు గారు ఎం. ఎల్. ఏ. ఇట్లు తెల్పుచున్నారు:

మంథెన్న హయిస్కూలులో ఈ సంవత్సరం నూటికి (60) బంతులు హెచ్. ఎస్. సి. పరీక్షలో ఉత్తీర్ణులగుట ముదావహము. కానిఇచటివిద్యార్థులకు పరిమితమైన (స్కూలు, బిల్డింగ్), వసతిగాలయము లేక చిన్న చిన్న రేకుల షెడ్డులలో విద్యనభ్యసించుట మిక్కిలి అసౌకర్యములకును, అవస్థలకు గురికావలసియున్నది. వానకాలములో వానలు, ఎండకాలములో ఎండలవలన విద్యాభ్యాసము సక్రమంగా జరుగుటలేదు. దీనినిగురించి "అక్కడికిరాక మూలబడిపోయి కారుచున్నస్కూలు భవనపు కప్పు తీసివేసి అస్బెస్టాండ్ రేకులువేసి ఒకమంచి ఏర్పాటు చేయుము"ని పి. డబ్ల్యు. డి. మంత్రిగారిని కోరినదానికి ఇటీవల సమాధానం శ్రీ మంత్రిగారు లిఖిత పూర్వకంగా, ఈ విధంగా ఇచ్చినారు.

"క్రుంగిపోవుచున్న స్కూల్ భవనంపై కప్పుతీసి మరి రేకులకప్పు వేయుటంగూడా పనికిరాని దియు, అపాయకరంగా నుండెడుగదులు. మరియు మంథెన్న గ్రామములో భూసంబంధ భవనాలకు యోగ్యం కానిదిగా ఉండటం వల్ల ఇకముందు భవనాలు కట్టడమో, ఆపడమో లేక క్రొత్తవిధానమేఅవల్యంబించుటమో జరగాలి. ప్రస్తుతం విద్యార్థులయొక్క వసతాలయావసరము తొలగించుటకు ఎత్తయినస్థంభములపైరేకుల మర్చి వాక్కలకు మంచికప్పు వేయు ఏర్పాటు చేయుచున్నాము."

### గ్రంథాలయము

మంథెన్న గ్రామంలోని విజ్ఞాన ప్రచారిణీ గ్రంథాలయానికి ప్రభుత్వములో శ్రద్ధగైకొని నడిపిన శ్రీయుత లోకా. లక్ష్మణశర్మగారు ఎంతోశ్రద్ధతో విజయవంతంగా నడుపుచున్నారు. దిన పత్రికలు, వారపత్రికలు రావటం, అనేక పాఠకులు లాభం పొందటం, సభ్యత్వం పెరగడం గ్రంథాలయము యొక్క ఉన్నతిని సూచిస్తున్న వి. ఇటీవలనే ఈ గ్రంథాలయానికి ప్రభుత్వ సహాయం దొరకాలని విద్యాశాఖకు నివేదిక పంపబడినది. ప్రభుత్వంవారు ఈ దూరప్రదేశంలో నేరవేస్తున్న ఈ గ్రంథాలయానికి సత్వరసహాయమేర్పాటు చేయాలని కోరుతున్నాను.

## తక్షణ మే మిడిల్ స్కూల్ కావాలి

ఖమ్మం, జూన్ 19

చాలమంది విద్యార్థులకు అవకాశం కలగనందున ఖమ్మంలో మిడిల్ స్కూల్ ఉండాలని పట్టుదల చాలా కాలంగా అభివృద్ధి చెందింది. విద్యార్థులు యితర పాఠశాలలో చేరక కాకుండానికి ప్రయత్నించ వలసి ఉంది. కాని ఈ సంవత్సరం కూడా విద్యార్థుల చేరికకు తగిన ఏర్పాటు జరుగలేదు. మొదటి ఫారంలోనికి చేరికకాగోరు 300 విద్యార్థులు నిరాకరించబడినారు. ఖమ్మంకు 10 మైళ్ళదూరంలో ఎచ్చటాగ్గమిడిల్ స్కూల్స్ లేవు. అందుచేత ప్రజలు విద్యార్థి కావలసిన కోరేదేమంటే ఈ విషయాన్ని గ్రహించి వెంటనే ఖమ్మంలో ఒక మిడిల్ స్కూల్‌ను తెరవ వలెనని

(ఎ. ఎస్. ఎస్.)

## కొడకండ్లలో ఆంధ్ర సారస్వత పరిషత్తు శాఖ స్థాపన

కొడకండ్ల, జూన్ 20

ఈ నెల 11 వ తేదీన పరిషత్తు పక్షమునుండి శ్రీ చొల్లేటి నర్సింహశర్మ కవిగారు వయోజన విద్యప్రచారార్థము ప్రభుత్వప్రచారశాఖ వ్యాక్తో ఇదటికివచ్చిరి. రాత్రి ప్రదర్శనము గం॥ 8 నుండి గం॥ 11/2 వరకు చూపించబడెను. 5,6 గ్రామములనుంచి ప్రజలు వచ్చిరి. ప్రేక్షకుల సంఖ్య 6 వేలకు మించియుండెను. మధ్య మధ్య గేయములద్వారా శ్రీ శర్మ గారు వయోజనులకు ప్రబోధించిరి.

శాఖా స్థాపనము జరుపబడెను. కార్యకర్తలు క్రింది విధముగ గలవు, సుంకరి నేని శేషయ్యగారు (అధ్యక్షులు), గొర్లపాటి రామచంద్రారెడ్డి గారు (ఉపాధ్యక్షులు), పాలకుర్తి నరసింహ రామశర్మ గారు (కార్యదర్శి), పసాంకుశం వెంకట రంగయ్య గారు సహాయ (కార్యదర్శి).

సభ్యులు:- కుందూరు కొండల్ రెడ్డిగారు, కుందూరు శేషగిరిరెడ్డి గారు పేరం మల్లయ్యగారు, మదూరు రామచంద్రయ్య గారు, రేపూరి శంభయ్య గారు, కోదూరు రంగారెడ్డి గారు, బలభోజ భద్రయ్య గారు, జాటిపాముల వెంకటాద్రిగారు, రాపోలు నరసయ్య గారు, నమ్మల శ్రీహరిగారు, పందూరు శేషగిరిరావు గారు శిరికొండ లక్ష్మి నర్సయ్య గారు.

## జర్నలిస్టుల సమావేశం

వరంగల్, జూన్ 18

వరంగల్ జిల్లా వర్కింగ్ జర్నలిస్టుల సంఘంవారు జర్నలిజం (పత్రికా రచన)పై కొన్ని ఉపన్యాసాలను ఏర్పాటుచేశారు. అందు మొదటిది జూన్ 21వ తేదీ సాయింత్రం 6 గంటలకు హనుమకొండ "టౌన్‌హాల్"లో ఏర్పాటుచేయబడింది. వరంగల్ జిల్లా కలక్టర్ శ్రీ ఎం. వి. రాజ్యేంద్ర తీర్థవాణికి ప్రారంభోత్సవం చేస్తారు. ఈ సమావేశానికి హాజరు కావలసిందని ప్రముఖ రచయిత, విమర్శకుడు అయిన శ్రీ సురవరం (ప్రతాపరెడ్డి, ఎం. ఎల్. ఏ; సమాచారశాఖ డైరెక్టర్ శ్రీ వినోద్ యు రావు 'హిందూ' పత్రికా ప్రతినిధి శ్రీ వాసుదేవరావు, పి. టి. ఐ. విశేషాల నిలయాంకర్, శ్రీ పి. సదాశివరావు (కాకతీయపత్రిక) గారలు ఆహ్వానింపబడ్డారు.

## ఓరుగల్లుజిల్లా ఆర్యసమాజ కార్యకర్తల సమ్మేళనము

ఓరుగల్లు, జూన్ 19

ఓరుగల్లు జిల్లా ఆర్యసమాజ కార్యకర్తల సమ్మేళనాన్ని ది 28,29 జూన్ 1952న, ఆదివారములలో జరుపుటకుగాను ఈ క్రింది విధముగా ఒక ఉపసమితి సభ్యులను ఎన్నుకొనైనది. శ్రీ మదూరి శంకరలింగము గారు 2, శ్రీ నర్సింహార్యగారు 3, శ్రీ వం॥ రుద్రదేవుగారు. 4 శ్రీ లక్ష్మణార్య 5, శ్రీ దేవలపల్లిదామోదర రావుగారు.

ఈ సమ్మేళన సందర్భమునదమీన కేసరి శ్రీ వం॥ వినాయకరావువిద్యాలంకార్ (ఉద్యోగమరియు వ్యాపార శాఖా మాత్యులు), యువకహృదయ సారథి శ్రీ వం॥ నరేంద్రజీ(ఆర్య ప్రతినిధి సభాధ్యక్షులు) శ్రీ వం॥ ప్రేమచంద (భజనోపదేశక్) గారలు సమ్మేళనమున పాల్గొనుటకు ఉపసమితి సభ్యులు ఆహ్వానింపబడుచున్నారు.

## కాందిశీకుల సత్యాగ్రహం

కరీంనగర్, జూన్ 19

సత్వర పునరావాసానికి వ్యయసహనికై భూములను పొందడానికి అప్పులుఅందు బాటులోనికి తెచ్చుకోడానికి గతమూడురోజులనుండి కరీంనగర్ సబ్ డివిజన్‌లోని వెయ్యిమంది కాందిశీకులు యిక్కడ ప్రదర్శనాలు జరుపుతున్నారు.

నిన్న నిక్కడవారు బహిరంగసభ జరిపి తమకోర్కెలు మన్నింపబడేదాకా సత్యాగ్రహం జరుపనిర్ణయించుకున్నారు.

## సింధునదిమీద ఆనకట్టలు

### పాక్ ప్రభుత్వానోపణ ఖండన

న్యూఢిల్లీ, జూన్ 19

భారత ప్రభుత్వం చేతగాని, లేక కాశ్మీర్ ప్రజాప్రభుత్వంచేతగాని సింధునదిమీద డాంలుకట్టబడలేదని ప్రకటిస్తూ పాకిస్థాన్ ప్రభుత్వం కావించిన ఆరోపణను భారతప్రభుత్వం వెల్లడించిన ఒకప్రకటన ఖండిస్తున్నది. సింధునదికి పైభాగములో కొండప్రాంతాల్లో డాంలుకట్టబడినందువల్ల సింధులో యారిగేషన్ పనులకు ఆటంకం కలుగుతున్నదని పాకిస్థాన్ ప్రభుత్వం ఆరోపించింది.

జమ్మూకాశ్మీరు స్టేటును మినహాయించి ఇండియాలోని ఏ ప్రాంతానికిగాని ఉపయోగపడేట్లు సింధునదినీటిని వినియోగించుకొనడానికేమాత్రము వీలు లేదు. సింధునది టిబెట్, జమ్మూకాశ్మీర్, పాకిస్థాన్ లనుండా మాత్రమే ప్రవహిస్తున్నది. జమ్మూకాశ్మీర్‌లోయానదికొండ ప్రాంతాల్లో ప్రవహిస్తున్నందున ఎక్కడా ఆనకట్టకట్టి నీటిని వేరుపాయలుగా ప్రవహింపజేసి లాభంపొందేందుకుకూడా వీలులేదు.

## అసెంబ్లీలో భాషా సమస్య

### హిందీలోనే మంత్రుల సమాధానాలిస్తారని స్పీకర్ హామీ

హైదరాబాద్, జూన్ 19

అనేక భాషలుగల హైదరాబాద్ శాసనసభలో నేడు ప్రశ్నోత్తరాల సమయంలో కొంత జోరుగా జరిగింది. కొందరు సభ్యులు ప్రాంతీయ భాషలలో సప్లిమెంటరీ ప్రశ్నల నడిగినపుడు మంత్రి జవాబు చెప్పలేకపోయాడు.

కొందరు శాసనసభ్యులు ఇంగ్లీషు గాని, హిందూస్థానీ (హిందీ లేక ఉర్దూ) గాని తెలియనివారు. వారికి తమ మాతృభాష (తెలుగు, మరాఠీ, కన్నడం) ఒక్కటే తెలుసు.

శ్రీ ముత్తయ్య (పి. డి. ఎఫ్) (గ్రామపుర్కర్ని గ్రామంతో) శ్రీ దేవీ సింగ్ చౌహాన్ తెలుగులో ఒకప్రశ్న వేశారు. ఆ ప్రశ్నకు మంత్రి గారు వడి హిందీలోగాని, ఇంగ్లీషులోగాని ఆ ప్రశ్నను తిరిగి అడగమని చెప్పారు.

అప్పుడు ముత్తయ్యయిలా అన్నాడు. "మీకు తెలుగుగాదు. నాకు హిందీ గాని, ఇంగ్లీషుగాని రాదు. చిక్కంతా యిక్కడేవుంది" అన్నాడు (నవ్వు)

హాస్యరసాభిజ్ఞుడు అనీ ఆ మెంబరిచిన సప్లిమెంటరీప్రశ్న సభకు వివరించవలసిన శ్రీయుత శాంతాబాయి నేరు పోవడం అడిగిన ప్రశ్నయిది, అనిచెప్పబోతుండగా సభంతా నవ్వులపాలయి పోయింది.

పి. డి. ఎఫ్. నాయకుడు శ్రీ వి. డి. కె. దేశ్‌పాండే మాట్లాడుచు నూటికి 50 మందికిపైగా సభ్యులకు యింగ్లీషు తెలియదనీ, అందువలన సభాకార్యక్రమం అంతా సభ్యులు అర్థం చేసుకోడానికి తగిన ఏర్పాటు చేయవలసినదని చెప్పాడు.

మంత్రిగారు లిఖిత పూర్వకంగా సమాధానంయిస్తే ఆ సభ్యుడు ఇతరులచే చదివించుకొనవచ్చునా దేశ్‌పాండేఅన్నాడు.

శాసనసభాధ్యక్షుడు శ్రీ కాశీనాథ రావువైద్య సమాధానంయిస్తూ మంత్రులు సాధ్యమైనంతగా హిందీలో జవాబులు యిస్తారని సభలో కొనసభ్యులకు హామీయిచ్చారు.

హిందూస్థానీ (ఉర్దూ) చాలామంది సభ్యులకు అర్థమవుతుంది గనుక, మంత్రులదాకా హిందూస్థానీ తెలుసు గనుక మంత్రులు జవాబులను హిందీలో యిస్తుంటే సభ్యులు సప్లిమెంటరీలు అడగడానికి అవకాశం ఉంటుందని ఒకసభ్యుడు చేసిన సూచనకు జవాబుగా స్పీకర్ అలాచెప్పారు.

## సాంఘిక సేవా సంఘము

### సహోపాధ్యాయుల లాటరీ

హైదరాబాదు, జూన్ 19

భారతసాంఘిక సేవాసభ (హైదరాబాదు శాఖ) అధ్వర్యాన ఒక లాటరీ (రాఫిల్) ఏర్పాటు కావింపబడుతున్నది. ఇది హైదరాబాదు ప్రభుత్వం అనుమతిపొందింది. రాఫిల్ కమిటీకి అధ్యక్షులు శ్రీయుతి కే. వెల్లోడి, డా. చెన్నారెడ్డి, శ్రీయుతి బి. రామకృష్ణారావు, శ్రీయుతి మేహ్రోత్రా గారలు ఉపాధ్యక్షులు. లాటరీ మొత్తం పు తేదీ 1952 సెప్టెంబరు 1 వతేదీదాకా పెవిలియన్ లో 1952 సెప్టెంబరు 25 తేదీన లాటరీకలుపబడుతుంది.

బహుమతులు ఈ క్రింది విధంగా ఉంటాయి:

ప్రథమబహుమతి: రూ.7,000 లు
2వ బహుమతి: మోటారుసైకిలు.
3వ బహుమతి: కుట్టుపనిమిషన్.
నాల్గవ బహుమతి: రేడియోసెట్టు
ఐదవ బహుమతి: రాలీసైకిలు.
ఆరవ బహుమతి: టేబిల్‌గడియారం.
ఏడవబహుమతి: కెమెరా.

టిక్కెట్టు పుస్తకాలు జిల్లాలలోని భారతసాంఘిక సేవాసభ శాఖలు, జిల్లాలోని హైదరాబాదు స్టేటు బ్యాంకు శాఖలు, హైదరాబాదు స్టేటుబ్యాంకు, భారత సాంఘిక సేవా సభ రాఫిల్‌గా. ప్రధాన కార్యదర్శి, లేక కోశాధి పతులనుండి పొందవచ్చును.

రాఫిల్‌నుండివచ్చే ఆదాయంయావత్తు భారతసాంఘిక సేవాసభ, సాంఘిక సంక్షేమకార్య కలాపాలకోసం, రాయలసీమ కొరకు, ఇతర సంఘసంక్షేమ సంస్థలకొరకు వినియోగింపబడనున్నవి కాబట్టి సంఘసంక్షేమ కార్య కలాపాలలో అభిమానంగల వారెల్లరూ ఎక్కువగా టిక్కెట్లను కొనడం చేసి టిక్కెట్ల అమ్మకానికి కృషిచేయగలరని ఆశించబడుతున్నది.

## ఉస్మాన్‌గంజ్ ధరలు

గుబ్బాబుచ్చయ్యగారి కౌంకటేశం కమీషన్ ఏజంట్ హైదరాబాదు 20-6-1952

| 1లో కిలో | నల్లగొండకి | |
|---|---|---|
| కనుపు | 35-0-0 | 50-0-0 |
| పెసర్లు | 57-8-0 | 58-0-0 |
| కందులు పెద్దవి | 43-0-0 | 52-0-0 |
| ఎర్రకందులు చిన్నవి | 44-8-0 | 46-0-0 |
| మినుములు | 53-0-0 | 55-0-0 |
| శనగ | 54-0-0 | 55 0 0 |
| ఉలవలు | 29-0-0 | 29-9-0 |
| జొన్నలు | 34-0-0 | 37-12-0 |
| చింతగింజలు | 9-12-0 | 10-0-0 |
| మిరపకాయలు | 55-0-0 | 75 0-0 |
| చింతపండుకొత్తది | 25-8-0 | 0 |
| ఉల్లిగడ్డ | 16-8-0 | 18 4 0 |
| జీలకర్ర | 40-0-0 | 41-0-0 |
| శనగలు | 65-8-0 | 66-0-0 |
| యిప్ప పలుకు | 47-8-0 | 48-0-0 |
| పుప్పులు | 75-0-0 | 95-0-0 |
| ఇలాతిపలుకదిన్నవి | 97 12-0 | 68-0 0 |
| ఆముదాలు | 61-0-0 | 61-11-0 |
| ,, నూనె కి | 40 12-0 | |
| పెద్ద కందిపప్పు | 65-0-0 | 66-0-0 |
| చిన్నకందిపప్పు | 61-0-0 | 62-0-0 |
| పెసరపప్పు | 76 0-0 | 79-0-0 |
| మినుపపప్పు | | 82-0-0 |
| 15 శేర్లమణుగు | | |
| ధనియాలు | 12 0-0 | 12-4-0 |
| ఆవాలు | | 13-4-0 |
| జీలకర్ర | 6-12-0 | 7-0-0 |
| వోము | 6-8-0 | 7-0-0 |
| 2 శేర్లమణుగు | | |
| మూత | | 13-12-0 |
| ఆముదము | | 14-0-0 |
| 40- శేర్ల మణుగు | | |
| సోపు | 80-0-0 | 90-0-0 |
| పసుపు | 145-0-0 | 175-0-0 |
| బంగాళాదుంప | 18 | 102-0-0 |
| బండి | 1003 | 78-0-0 |

## ఆకర్షణీయ కార్యక్రమము

### హైదరాబాద్

ఆదివారం జూన్ 22

7-00 తెలుగువార్తలు 7-15 చావలి కృష్ణమూర్తి 8 00 ఆంగ్లమున వార్తలు 8-15 భజన కృష్ణయ్యాలాల్ 8-25 ఖ్యాల్ అహీరీ : బెంగారీ బాయి 8-40 బస్సరీ: ఎ.ఎమ్. గాడ్‌లో లే భయిరవిని 8-50 ఫుజలీ: జహీరాబాలీ 9-00 ఉర్దూలో వార్తలు 9-15 బాలవినోదం పోటీ కథ రచన: ఎ. స్వారాజ్యలక్ష్మి. పక్షిసభ పాటకథ రచన: ఎస్. లింగమూర్తి, పొట్టిబాల, చిట్టిమరదలు (8) బాలగోష్ఠి 9-45 శ్రీ పంపాల్ 12-30 చిత్రపటాలే (8) 12-50 మహారాష్ట్రమున వార్తలు 1-00 ఆనో బచ్చో- పిల్లల కార్యక్రమము 1-30 ఆంగ్లమున వార్తలు 1-40 గీతమంజూషా (8) 1-50 తెలుగున వార్తలు 5-30 మహారాష్ట్రమున కార్యక్రమము 6-00 ఆంగ్లమున వార్తలు 6-10 స్థానిక ప్రకటనలు 6 15 భజలే: జహీరాబాలీ 6-25 బస్సరీ: ఎ. ఎమ్. గాడ్‌లో లే ఫీల్మ్‌సలాని 6-35 తుమ్రి : బెంగారీ బాయి 6-15 గ్రామసీమ సినిమా పాటలు (8) 7-00 తెలుగువార్తలు 7-15 గ్రామసీమ భజనకీర్తనలు; వి.ఎస్. లక్ష్మీనారాయణ్ క్లారినెట్: ఎల్. రాయన్న. విశేషాలు మార్కెటు ధరలు, వాతావరణము 7-45 కన్నడమున వార్తలు 8-00 ఉర్దూలో వార్తలు 8-15 చిలుపలు పలుపలు చేయడం : జేబదిత్యుల వర్ణనలు ప్రసంగం గాడేపల్లి జగన్నాథం. 8-30 గీత్: కృష్ణయ్యలాల్ 8-40 ఖ్యాల్ నూరదాసీ బుల్లర్; బెంగారీ బాయి 9-00 ఆంగ్లమున వార్తలు 9-15 హిందీలోవార్తలు 9-30 ఫిల్మీ రాగ్ : హిందూస్థానీ కౌర్ కన్నాటిక్ పద్ధతిలో మాల్కోస్ కౌర్ హిందోళం నిర్వహణ: బెంగారీ బాయి చావలి కృష్ణమూర్తి. 10.50 ప్రసారి సమాప్తి.


జలుబులు సూచించే సమయంలో బిడ్డపట్ల జాగ్రత్త!



చిన్నవయస్సులో మీబిడ్డ పొందే జాగ్రత్తమీదనే అతని పూర్ణ ఆరోగ్యము ఆధారపడి వుంటుంది. భయంకరమైన లివర్ వ్యాధి ఆ చిన్న వయస్సులోనే ఆరంభమవచ్చును. వ్యాధిని వెంటనే పోల్చి సరియైన చికిత్స చేసినచో పరవాలేదు. గాని అశ్రద్ధ చేసినచో దీర్ఘకాలం వేదన, జబ్బుతో బాధ అనుభవింపవలసి వస్తుంది.

జమ్మివారి లివర్‌క్యూర్ చంటిబిడ్డలపాలిట శ్రీరామరక్ష. ప్రతి సంవత్సరం తుమందు వేలాది పసిపాపలను వ్యాధినుంచి కాపాడి ఆరోగ్యవంతులను చేస్తున్నది.

జమ్మి వెంకటరమణయ్య అండ్ సన్స్
మైలాపూరు, మద్రాసు

జమ్మి లివర్‌క్యూర్ మాత్రలు

బ్రాంచి: ఓరుగంటివారి వీధి, విజయనగరం.

నేటి రాత్రి నేటి రాత్రి
ప్రొడ్యూసర్: డైరెక్టర్: దేవకీబోస్
అశేష జనాన్ని ఆకర్షించుచున్నది.
'రత్నదీప్'
గానము:- రాబిన్ ఛటర్జీ:
లిబర్టీ [డిలక్స్ థియేటర్]
బషీర్‌బాగ్, హయిద్రాబాదు-ద.
ఆటలు సమయములు మామూలే.
ఉదయం 11 నుండి 2 గంటలవరకు అడ్వాన్సుబుకింగ్:
1-12-0, 2-4-0, 3-6-0 మాత్రమే.

4 వ సమిష్టి వారం
యువ సంగీత
'టింగ్ రంగ'
(తెలుగు)
తారాగణము:- యస్. వరలక్ష్మి, శ్రీరామమూర్తి,
చిత్రాలో సికింద్రాబాదు
ఆటలు సమయములు మామూలే.

నేటి రాత్రి నేటి రాత్రి
అజిత్ పిక్చర్సు వారి
'వీర అర్జున్'
ఇదివరకు కర్ణానందముగా వింటిరి.
తారలు:- త్రిలోక్‌కపూర్, నిరూపరాయ్, మహీపాల్, వసంతరావు పహల్వాన్, మెహతాబ్ అమీర్‌కర్నాటకి.
ప్యాలెస్ — మనోహర్
హయిద్రాబాదు. సికింద్రాబాద్.
[EDIN]

నేటి రాత్రి నేటి రాత్రి
జ్యూపిటర్సు వారి
కన్నియన్ కాదలి
తక్క
'తప్పులతమాషా'
ప్యారమౌంట్‌లో సికింద్రాబాదు.ఫోన్:7280
రోజు రెండాటలు: 6-30, 9-45. శుక్ర, శని, ఆదివారం
ఇతర శెలవులందు పగలు 3-15 లకు మ్యాటినీలు:
(పూర్ణారిలీజ్.)

నేటి రాత్రి నాలుగవ సమిష్టి వారం నేటి రాత్రి
పక్షిరాజా వారి
'కాంచన' (తెలుగు)
తారాగణము:- లలిత,పద్మిని, రామస్వామి, దొరస్వామి, దొరరాజ్, రామశర్మ, కుమారి, ఋమేంద్రమణి, నంబియార్, శాంతస లక్ష్మి.
రాజేశ్వర్ ★ సాగర్
సికింద్రాబాదు, ఫోన్ నెం. 7144. హైద్రాబాదు, ఫోన్ నెం. 4160.
ఆటలు సమయములు మామూలే.
[చమ్రి యారిలీజ్]

నేటిరాత్రి 12 వ వారం నేటిరాత్రి
రాగిణీ వారి 'ధర్మదేవత'
(తెలుగు)
రాహత్ మహల్-ముషీరాబాదు, హయిద్రాబాదు
ప్రదర్శనసమయములు మామూలే.
(రాజశ్రీ రిలీజ్)

నేటిరాత్రి 4 వ వారము నేటిరాత్రి
డార్లింగ్ లిమ్స్ వారి రజితోత్సవ
'మహల్'
యాకుత్ మహల్
యాకుత్‌పుర, హైద్రాబాదు
(ఉమా ప్రసాద్ రిలీజ్)

గర్భామృతము
సమస్త గర్భాశయ రోగములకు అద్భుతముగా పనిచేయును
మోడల్ ఫార్మసీ, విజయవాడ.
నల్లగొండజిల్లాకు ఏజెంటు:- డా॥ యం. వి. గుప్త, నల్లగొండ

## ప్రకటన

యిందువల్ల కల్కుల చెర్వు వ పరిసర గ్రామప్రజలకు తెలియపరచడయేమనగా నాతమ్ముడగు ఉమ్మడి చినముట్టయ్య కోమారుడగు రామయ్య భార్య పిచ్చమ్మ నా తమ్ముడు వ నా తమ్ముని కోమారుని ద్వారా తనకు కేవలం జీవితాంతము హక్కుతో నే సంభవించిన కల్కుల చెర్వు గ్రామములో ఉన్న స్థిరచర రూపకము ఇండ్లు భూములును దురుద్దేశముతో యెట్టి ఫలంలేకుండా సన్నిహిత వారసుడగు నాకు చెందకూడదనే దురుద్దేశముతో అన్యాక్రాంతము చేయదలచు చున్నట్లు తెలియుచున్నది. కావున సదరు పిచ్చమ్మకు కల్కులచెర్వు గ్రామములో ఉండుతున్న స్థిరచర రూపకమైన ఆస్థిని శాస్వితంగా అన్యాక్రాంతం చేయుటకు యెట్టిహక్కు ఉండిలేదు. కేవలం జీవితంవరుకే హక్కు గలదు. కావున యెవరును కొనుటకు తాకట్టు వగైరాచేసుకొనగూడదు అట్లు చేసినను చెల్లనేరదు. 16 జూన్ 1952

ఇట్లు
ఉమ్మడిపిచ్చయ్య వ॥ వెంకయ్య
రియాయ కల్కులచెర్వు
తాలూకా హుజూరాబాదు
జిల్లా కరీంనగరు.

## నియోజక వర్గ జనాభా

### సెన్సస్ లెక్కలనుబట్టి ఎక్కువకు మార్చడానికి బిల్లు

న్యూఢిల్లీ, జూన్, 18

1951 జనాభా లెక్కలనుబట్టి నియోజకవర్గాల నిర్ణయాన్ని స్థిరీకరించేందుకుగాను భారత రాజ్యాంగంలో కొంత సవరణను కావించే నిమిత్తం న్యాయశాఖామంత్రి శ్రీనివాస్ వి. విశ్వాస్ నేడు పార్లమెంటులో ఒక బిల్లు ప్రవేశపెట్టాడు.

రాజ్యాంగంలోని (6) (1) ఖండిక ప్రకారం పార్లమెంటులో ప్రతి నియోజకవర్గం సంఖ్య 500కు పరిమితం కావించబడింది. ఆర్థిక (1) బి ప్రకారం 750000 మంది ప్రజలకు ఒక ప్రతినిధి తప్పక ఉండాలని నిబంధించబడింది కూడా.

అంచనా వేయబడిన జనాభా 1952 జనాభా లెక్కలవల్ల తేలిన జనాభాఎక్కువ ఉన్నట్లు తేలింది. ప్రస్తుత పార్లమెంటుకు ఎన్నికైన ప్రతినిధులు 7.2 లక్షల జనాభా కొరకుగా 470 మందిఉన్నారు. కాని జనాభా లెక్కలవల్ల 7.2 లక్షల కొరకుగా ఎన్నికైతే 500 పరిమితసంఖ్యకు ప్రతినిధులసంఖ్య ఎక్కువ కావలసివస్తుంది. అదువల్ల 7.2 లక్షలకొక ప్రతినిధిఅను దాన్ని మార్చి 7.5 లక్షలకొక ప్రతినిధి అని నిర్ణయించడం అవసరమౌతున్నది. కాబట్టి సబ్ సెక్షన్ 81. (1)లోని నియోజక వర్గపు జనాభా మార్చాలి.

ఈ సవరణను ఉద్దేశించి న్యాయమంత్రి శ్రీ సి. డి. విశ్వాస్ నేడు బిల్లు ప్రవేశపెట్టారు.

## అమెరికా ఉక్కు పరిశ్రమ

### పునరుద్ధరణకు వివిధ వర్గాల వారి సన్నాహాలు

వాషింగ్టన్, జూన్ 18

అమెరికాలో ఇటీవల మూసివేయబడ్డ ఉక్కు పరిశ్రమను పునరారంభించేందుకు ప్రయత్నాలు తీవ్రంగా జరుగుతున్నాయి. ఈ సమస్య పూర్తిస్థాయిలో పరిష్కరించేందుకు మీరుగా కార్మిక సంస్థలు పట్టాన్ని సవరించడానికి సెనేట్ బ్యాంకింగ్ కమిటీ సన్నాహాలు చేస్తున్నారు.

చమత్కారంగా వుండటం లేదా ఆపరేటర్లు ఎదురుచూస్తున్నారు. మరొకవైపు ఉక్కు కర్మాగారాల యజమానులు కూడా వాషింగ్టన్‌లో సమావేశమై ఈ విషయాన్ని గురించి సమాలోచనలు జరిపారు.

ఉక్కు కర్మాగారాలను స్వాధీనం చేసుకునే అధికారం ప్రెసిడెంటుకు లేదని సుప్రీంకోర్టుఇటీవలచెప్పినతీర్పును గురించి ప్రెసిడెంటు ట్రూమన్ వ్యాఖ్యానించేదేమీ లేదని వైట్‌హౌస్‌లో ట్రూమన్ కార్యదర్శి అన్నాడు. ఆ తీర్పుఫలితంగా అనేక కర్మాగారాలు మూసివేయబడ్డాయి. తత్ఫలితంగా 6,50,000 మంది కార్మికులకు పనిలేకుండా పోయింది.

ఈ తీర్పుకు ముందు రోజులలో కర్మాగారాలన్నీ అహర్నిశాలు పని చేయడంవల్ల చాలా ఉక్కునిలువలో ఉన్నందువల్ల, ఉక్కుకొరత మాత్రం ఇంకా ఏర్పడలేదు.

అయితే సుప్రీంకోర్టుతీర్పుఫలితంగా న్యాయస్థానాలను తోసిరాజనగల అధికారం ఏర్పరిచేదన్న విషయం స్పష్టమయినది. అనేకపత్రికలు ఆ తీర్పును గురించిఇటీవలఫలితాన్ వ్యాఖ్యానించాయి

అమెరికా సెనేటర్లుకూడా సుప్రీంకోర్టు తీర్పుపబ్లుగానేఉన్నదని భావిస్తున్నారు. తమ ప్రతినిధుల ద్వారా చట్టాలు చేసుకొనే హక్కు ప్రజలకు మాత్రమేవున్నదనీ, సెనేట్ ఆమోదం లేనిదే ప్రెసిడెంటు ఎటువంటి శాసనం చెయ్యరాదని సుప్రీంకోర్టు తన తీర్పులో పేర్కొన్నది.

డెమోక్రాట్ సెనేటర్ జాన్ ఎల్ మెక్‌క్లెలెండ్ ఆ తీర్పును గురించి ఇలా వ్యాఖ్యానించాడు.

సుప్రీంకోర్టు తీర్పుశాలా విశేషకంగా వున్నది. అటువంటి వైద్యమే శేషపోతే మన ప్రజాస్వామ్యం చిరకాలం మనలేదు.

రిపబ్లికన్ సెనేటర్ హెన్రీ పాటర్ ఫెస్టన్ ఇలాఅన్నాడు.

మనది న్యాయశాస్త్రంతో సన్నిహిత సంబంధంగల ప్రభుత్వం గాని, వ్యక్తులకు ఆధిక్యమిచ్చే ప్రభుత్వం గాదని సుప్రీంకోర్టు తీర్పు స్పష్టం చేస్తుంది. పరిపాలనాధికారాలన్నీ ప్రజలచేతుల్లోనే ఉన్నాయనీ, ప్రజలువాటిని కాంగ్రెసు కిప్పారనీ ఆ తీర్మానం చెప్పుతూంది.

సుప్రీంకోర్టు తీర్పును మరికొందరు విమర్శించారు. డెమోక్రాటు పార్టీకి చెందిన సెనేటర్ ఇలా అన్నాడు.

'ముందేమి జరుగనున్నదో ఇప్పుడే చెప్పలేము. విషయ పరిస్థితులే ప్రభుత్వ రక్షణకై ప్రెసిడెంట్ తన స్వనిర్ణయం ప్రకారం తగు చర్యలు తీసుకోవలసి రావచ్చు. అటువంటి అధికారం ప్రెసిడెంటుకుండడం తప్పుకాదు.

## స్వేచ్ఛావ్యాప్తికై ట్యూనీషియా పోరాటం

ట్యూనీషియా బి వా దా న్ని ఇతరిసూ బి, ఉపయోగపడేవ్ ప్రాసిన న్యాయం లాంటిక వాండువారు పడుతున్నది.

సమీప ప్రాచ్య ప్రజలూ, ఉత్తర ఆఫ్రికాప్రజలూ జాతీయస్వాతంత్ర్యాన్నికై తీవ్రపోరాటం సాగిస్తున్నారు. బూర్జువా ప్రాచ్య విద్యా పండితులు తూర్పుదేశాల్లో "ప్రశాంత వాతావరణం" వ్యాపించివుందని కబుర్లు చెప్పకలిగే రోజులెప్పుడో గడచిపోయాయి. ఇరాన్, ఈజిప్టు, మొరాకో కదితర సమీపప్రాచ్యదేశాల ప్రజలు సామ్రాజ్యవాదదోపిడినిల్ గ్రహించకలదుకోలేదనీ, పాలకుల్ వారు ప్రయత్నిస్తున్న కొత్త ప్రపంచ యుద్ధంలో తమదేశాలు స్థావరాలుగా పుపయోగపడకు వారిక్షేమంలేదనీ యీదేశాలలో జరిగే సంఘటనకే ఋజువు చేస్తున్నాయి.

ఈ విషయంలో ఫ్రెంచి ప్రొటెక్టరేటైన ట్యూనీషియా కూడా అతే. 70 ఏళ్లక్రితమే ఫ్రెంచిపాలక వర్గాల శ్రేయస్సుకొరకు శాయుధ బలంతో దారుణబలవ పరిపాలన ట్యూనీషియా ప్రజలపైన్నిత్తి రుద్దబడింది. అయితే ఫ్రెంచిబలవ రాజ్యాధిపతులు పెల కొల్పిన పరిపాలనను ట్యూనీషియా ప్రజలెన్నడూ ఆమోదించలేదు. ట్యూనీషియా భూభాగంమీద సామూహిక చర్యలు పొంగించిన ఫాసిస్టు దురాక్రమణదారుల ఓటమితరువాత యుద్ధానంతర దశలో ట్యూనీషియన్ ప్రజల జాతీయ విముక్తి పోరాటం చాల పుష్కలితమయింది.

గత పంతొమ్మిదవశతాబ్దంలో ట్యూనీషియా ప్రధానమంత్రి, నియోజక్టార్ లిబరల్ పార్టీ స్టి ట్యూ షనల్ పార్టీ నాయకుడు అయిన సెనిక్: ఫ్రెంచి యూనియన్‌లో భాగంగానే ట్యూనీషియాకు ఆంతరంగిక స్వాతంత్ర్యాయిత్వదంగురించి పేరిస్‌లో సంప్రదింపులు జరపేడు. ట్యూనీషియా ప్రభుత్వంచేసిన డిమాండులు చాల స్వల్పమయినవి. ఫ్రెంచిమంత్రులు లేకుండా ట్యూనీషియా పరిపాలనకాగా మా (ఈనాడు ఫ్రెంచిరెసిడెంటుజనరల్ ట్యూనీషియా విదేశాంగ మంత్రిగానూ, ట్యూనీషియాలో ఫ్రెంచిసేనల అధ్యక్షత రక్షణ శాఖ మంత్రిగానూ వున్నారు.), ఒక ట్యూనీషియా శాసనసభ, పరిపాలన ట్యూనీషియన్లకే అప్పగించడం, యితర ట్యూనీషియా కోరిక కోరికలు కాని యీస్వల్పకోరికలనుకూడా ఫ్రెంచిప్రభుత్వం నిరాకరించింది. అది 70 సంవత్సరాలక్రితం "ట్యూనీషియాలో ఫ్రెంచికాన్సల్ జేకి (రాజుకి) ఆదేశాలిచ్చిన రోజుల్లో పరిపాలించిన విధంగా యీ నాడు కూడా ట్యూనీషియాను పాలించదలచుకుందని పేరిస్‌పత్రికలు వ్రాశాయి.

ట్యూనీషియా ప్రభుత్వం భేదతాసమితిలో ఫ్రాన్సుమీద ఫిర్యాదు దాఖలుచేసుకుంది. ట్యూ నీ షి యా ఫిర్యాదును 12 ఆరబ్, ఆసియా ఆఫ్రికన్ దేశాలు బలపర్చాయి. ఈఫిర్యాదుచెయ్యడం వల్లనూ, ట్యూనీషియా ప్రభుత్వం లాంగక పోవడం వల్లనూ ఫ్రెంచి అభివృద్ధి నిరోధక పరిపాలక వర్గాలు దుర్జన్యవిధానాన్ని చేపట్టడానికి నిర్ణయించేశారు. "దృఢచిత్తుడైన" డిమాటోకోక్యూనిస్టు ట్యూ నీ షి యాకు రెసిడెంట్ జనరల్‌గా నియమించేశారు. సెనిక్ ప్రభుత్వంచేత రాజీనామా యిప్పించ వలసిందనీ, ట్యూనీషియాలో "శాంతి" నెలకొల్పవలసిందనీ ట్యూనీషియన్ బేకి (రాజుకి) రెసిడెంటు జనరల్ ఆదేశమిచ్చాడు. "శాంతి" నెలకొల్పడమంటే జాతీయ విముక్తి యుద్యమాన్ని బలవంతంగా అణచివేయాలనీ, ట్యూనీషియా పరిపాలనా వ్యవస్థలో ఏవో కొన్ని మార్పులు ప్రవేశపెట్టే ఫ్రెంచి "సంస్కరణ" ప్రణాళికను ఆమోదించాలని అర్థం. ఫ్రెంచి పాలకవర్గాలకు ట్యూ నీ షి యాలో బలవ పరిపాలన వదలిపెట్టే ఉద్దేశం లేదనేవిషయం సుస్పష్టమయింది. మెడిటరేనియన్ మధ్య భాగములో ట్యూనీషియాను తమసైనికస్థావరంగా చేసుకోవాలని చూస్తున్న అమెరికన్ దురాక్రమణ కర్తలు ఫ్రెంచివారి నిర్ణయాలను బలపరుస్తున్నారన్న విషయం లోకవిదితమే.

ఫ్రెంచి బలవ రాజ్యాధిపతులు యిచ్చిన ఆదేశం ట్యూనీషియా ప్రజలకోపాన్ని రగులుకొల్పింది. బహిరంగ సభలు, ప్రదర్శనాలు, సమ్మెలు, ఫ్రెంచి వ్యతిరేక చర్యలు నిరాటంకంగా జరుగుతున్నాయి. ఫ్రెంచి అధికారులు రజలమీద దాడి చేయడానికి సాయుధ బలాలను తీసుకొచ్చేరు. రెసిడెంట్ జనరల్ డిమాటోక్లోస్ ప్రధాన మంత్రి మోక్నీ, మరియుక్లు కుట్రులనూ అరెస్టుచేసి, దేశపు జాతీయుల ప్రతిఘటనకి పంపించేడు. బెదిరింపులు వాత్తిడిక్రింద ట్యూనీషియా రాజు, దివాటోక్లో క్యూకిస్టమైన మనిషి వలన్ ఉద్దీన్ బుర్గుకు ప్రధానమంత్రిగా నియమించి, ట్యూనీషియా పరిపాలనలో "సంస్కరణ" ప్రణాళికను ఫ్రెంచి పరిణామిక, అర్థించడానికి అంగీకరించేడు.

ట్యూనీషియాలో 'ప్రొటెక్టరేటు' పేరుమీద తమ బలవ పరిపాలనను యూపులేకుండా నిలబెట్టే చర్యలను ట్యూనీషియాలో బలవరాజ్యాధిపతులు అనులు జరిపిస్తున్నట్టు కనిపిస్తుంది. కాని వాస్తవానికి ట్యూనీషియాలో ఏవొక్క నరుస్యా పరిష్కరించబడలేదు. ట్యూనీషియా ప్రజలు తమ జాతీయ స్వాతంత్ర్య పరుకాన్ని కొనసాగించడానికి దీక్షాకంకణ బద్ధులైవున్నట్టుగా సంఘటనలు తెలియజేస్తున్నాయి. ఈదేశంలో ఫ్రెంచి బలవ రాజ్యాధిపతులు అవలంబిస్తూన్న దౌర్జన్య దమనవిధికి వ్యతిరేకంగా ఏప్రిల్ 1వ తేదీన ట్యూనీషియాలో ఒక సర్వవ్యాపిత సమ్మె జరిగింది. ట్యూనీషియా ప్రజాపోరాటానికి స్వాతంత్ర్య కాముకులైన ప్రజలందరూ పూర్తిభూతి సహకారాలందజేస్తున్నారు. "ఫ్రెంచి సామ్రాజ్యవాద వర్గాలు తాము ఇండో చైనాలో పొందిన పరాజయాలనుండి గుణపాఠాన్ని నేర్చుకోలేదు. ట్యూనీషియాలో వారి పరిపాలన, వారికి పరాజయాన్ని ప్రాప్తింపజేస్తుంది" అని "ఫిల్లీ ఎక్స్‌ప్రెస్" అనేభారతీయ పత్రికవ్రాసింది.

టాంజీర్‌లో జరుగుతున్న సంఘటనలనుండి ఉత్తర ఆఫ్రికా తీవ్రపరిస్థితిని తెలుసుకోవచ్చును. బలవ రాజ్యాధిపతులు, సాయుధ బలంతో మొరాకోలోని ప్రజల జాతీయ స్వాతంత్ర్యోద్యమాన్ని అణచివేస్తున్నారు. కాని అది మొరాకోలోని ఫ్రెంచిబలవ పాలనను సుస్థిరం చేయడంలేదు. మొరాకోలో ఫ్రెంచి ప్రొటెక్టరేట్ సంస్థాపన 40వ వార్షికోత్సవ సందర్భంలో, మార్చి 30 వ తేదీన టాంజీర్‌లో ఫ్రెంచి బలవపాలనకు అనుమతిగా ఒకపెద్ద ప్రజాప్రదర్శనం జరిగింది. పోలీసు జోక్యం ఫలితంగా సంభవించిన సంఘర్షణలో 25మంది చనిపోయారు. 160 మందికిపైగా గాయపడ్డారు.

సమీపప్రాచ్య, ఉత్తర ఆఫ్రికా ప్రజలలో అధికతర శక్తితో వ్యాపిస్తూన్న జాతీయ విముక్తి యుద్యమంలో ట్యూనీషియా, టాంజీ సంఘటనలు, ముఖ్య భాగాలు.

## స్థానికవార్తలు

### నారాయణగూడెం బాలికల పాఠశాల ఫలితాలు

హైదరాబాద్, జూన్ 20

బాలికల ఉన్నతపాఠశాల (నారాయణగూడెము) లో యీ యేడాది ఎస్. ఎస్. సి. పరీక్షలో ఉత్తీర్ణులైన విద్యార్థినులు:-

మొదటితరగతిలో

ఎస్. ప్రమీల, కే. శకుంతలా, ఎ. శాంతకుమారి.

రెండవతరగతిలో

బి. కృష్ణకుమారి, జి. సరోజిని, ఆర్. సుజేత సౌభాగ్యం, కె. భాగ్యలక్ష్మి, జే జయదేవి, ఎస్. లలిత, ఎస్. సద్గుణ, ఎం. శారదాదేవి, వి. సరోజిని, ఆర్. శ్రీరంజని, ఎం ఊర్మిళ.

మూడవతరగతిలో

వి. కృష్ణవేణి, జి. చంద్రకాంత, వై. ఇందిర, ఎం. మంజుల, ఆర్. ప్రేమలతా, ఎస్. రత్నం, బి. శాంత బి. సరోజిని, డి. సులోచన, వి. వసంత కుమారి, వి. వినోదరెడ్డి, కే ఉమా కుమారి; బి. శాంత, ఎ. శ్యామల, టి. హైమవతి, వి. దుర్గా, డి. హేమలత, ఎం. రుక్మిణిబాయి, ఎం. సుకంధాబాయి, కే. పి. వకుళ-

### హిందీ విశారద విద్యాలయం

హైదరాబాదు, జూన్ 20

హైదరాబాద్ హిందీ ప్రచార సంఘ కార్యదర్శి శ్రీ కేసూరి ఆంజనేయ శర్మగారు యిట్లు వ్రాయుచున్నారు:

'రాబోవు జులై 1 తేదీనుండి సికింద్రాబాదులో హిందీ విశారద విద్యాలయం జరుగును. అందు దక్షిణ భారత హిందీ ప్రచారసభ వారి విశారద పరీక్షకు శిక్షణ యివ్వబడును. తరగతులు రోజూ సాయంత్రం 5॥ 6 లనుండి 8॥ 9 లవరకు జరుగును. విద్యాలయం జులై 1 వ తేదీ నుండి ఫిబ్రవరి 15 వ తేదీ వరకు జరుగును. దక్షిణ భారత హిందీ ప్రచారసభ రాష్ట్రభాష పరీక్షలోనూ హిందీరెండవ భాషగా ఇంటర్మీడియెట్ లోనూ ఉత్తీర్ణులైనవారికి ప్రవేశముండును. ఇదిగాక రాష్ట్రభాషలో సమానమయిన ఇతర హిందీ పరీక్షలలో ఉత్తీర్ణులైనవారు ఆపరీక్షతో సమానమైన హిందీ పరిజ్ఞానంకలవారు గూడా చేర్చుకోబడుదురు. కాని విద్యాలయ ప్రవేశ పరీక్షలో వారు ఉత్తీర్ణులు కావలసియుండును. వివరములకు హైదరాబాదు హిందీ ప్రచారసంఘ కార్యదర్శి- జాంబాగ్ 12 మహాభూపాల్ మంజిల్, హైదరాబాద్‌కు వ్రాయవలెను.

### ఆఫ్రికాకు అమెరికన్ పురాతత్వ శాస్త్రవేత్త పయనం

న్యూయార్క్, జూన్ 19

అమెరికాలోని ప్రముఖ పరిశోధకుడు, పురాతత్వ శాస్త్రవేత్త, రచయితయిన కెన్నెత్ సి. డిక్, గ్రేట్ పిరమిడ్‌ను గురించి క్రొత్తవిషయాలు తెలుసుకోడానికి ఆఫ్రికా వెళ్ళారు. ఈ జిప్టు ప్రభుత్వం, పేరొక ఫ్రెంచి పరియేటు సంస్థ ఆయనకు తోడ్పడగలవు.

మృదువైన సిరోజములు.

సాగనుగా అగపడును.

స్వస్తిక్ వారి

సువాసన

క్యాస్టరాయిల్

SWASTIK OILMILLS LTD., WADALA BOMBAY.

Som 173.

రామతీర్థ

బ్రిల్లియంట్ స్పెషల్ నెం॥ 1 తైలము

బట్టతలలో వెంట్రుకలు మొలిపించును. జ్ఞాపకశక్తి వృద్ధిచేయును. దృష్టికి సుఖనిద్రకు హామీ వచ్చును

కలుగుచున్నవి. వెంట్రుకలూడకుండ ఆవును అందరికి అన్నిఋతువులందు వుపయోగపడును.

[తా. 3-8-0 పెద్దసీసా రు. 2-0-0 చిన్నసీసా [అన్నిచోట్ల దొరుకును]

RAMTIRTH YOGASHRM
'Umesh Dham' 27, Vincent SqueStreet No. 2
Dadar (Centeral Rly) Station BOMBAY No. 14.
Tel. no. 62899.

ఈద్ పండుగకు చక్కని ఆకర్షణ

చక్కని నటన! శ్రావ్యమైన సంగీతం!

భగవాన్ ఆర్ట్స్ వారి

'అల్ బేల'

తారలు:- గీతాబాలి, మరియు భగవాన్ మొదలగువారు.

నేటి రాత్రి

మినర్వా టాకీస్ ఫోన్: 7419. సికింద్రాబాదు.

రోజు రెండాటలు: 6-30, 9-30,

శుక్ర, శని, ఆది సెలవులలో పగలు 3-30 లకు మ్యాట్నీ

ఈద్ పండుగకు విడుదల

బాలీ — సోదరీమణులు

రంగ్‌రంగ్

తారలు.- అశోక్‌కుమార్, గీతాబాలి, రమాదేవి, సుధాబాలి జానకీదాస్, మరియు జాని.

ఒకేసారి విడుదల.

నిషాత్ మరియు ప్యారమౌంటు

ఫోన్: 4792 హైదరాబాదు. ఫోన్: 7230 సికింద్రాబాదు.

అజంతా ఫిలిం వారి విడుదల.

లలిత కళల పాఠశాల

హైదరాబాదు - దక్కన్

1952-53 సంవత్సరపు సెషన్ జూన్ 16 వ తేదీన ప్రారంభమవుతుంది. ఈ క్రింది 5 సంవత్సరముల కోర్సులు నిర్వహింపబడుతున్నవి.

1. చిత్ర రచన 2. శిల్పము.
3. వ్యాపారచిత్రలేఖనము. 4. వాస్తుశాస్త్రము

మొదటి మూడు తరగతుల కోర్సులలో ప్రవేశానికి కావలసిన యోగ్యతలు:

1. మెట్రిక్యులేషన్ వరకు చదివి ఉండి, 2 వ లాంగ్వేజ్ డ్రాయింగు పరీక్ష సర్టిఫికెట్టు లేక దానితో సమానమైన సర్టిఫికెట్టు కలిగి ఉండవలెను.

వాస్తుశాస్త్రము:

1. అభ్యర్థులు మెట్రిక్యులేట్లు అయి ఉండవలెను. లెక్కలు, సైన్సు సబ్జెక్టులలో చదివిన వారికి ప్రాధాన్యం ఇవ్వబడుతుంది.
2. పైన తెలుపబడిన డ్రాయింగు గ్రేడు సర్టిఫికెట్టు

1. ప్రత్యేక కళల తరగతులు.
2. సాయంత్రం క్లాసులు:- 1 వ, 2 వ గ్రేడు డ్రాయింగు పరీక్షలు, ఇతర పరీక్షలు లేనట్టి కళల తరగతులు.

ఇతర వివరములు, ఎడ్మిషన్ ఫారములు హైదరాబాదులో నున్న లలితకళల పాఠశాలలో లభించగలవు.

(సం) ప్రిన్సిపాల్

మిత్రైనందిన రవాణా సమస్యను పరిష్కరించుకొనండి.

పెర్గూసన్ 8 - టన్నుల ట్రెయిలర్‌తో

ట్రాక్టరు ధర రూ. 7800/- లు మీ దగ్గరవున్న డీలరు వద్దనానికి ఉచిత రవాణా ఇవ్వబడును. అమ్మకం ఇతర స్థానిక పన్నులు ప్రత్యేకంగా మీరు పొలంలో ప్రదర్శన ఏర్పాటుకు అవగలదు.

కొలతలు.
మొత్తం పొడవు 166 2/3". మొత్తం వెడల్పు 76". సాధారణ ట్రాక్ 56". కొండప్రాంతాల ట్రాక్ 64". లోతట్టు దాటి వెడల్పు 88". లోడింగ్ లయిన్ 88", ప్రక్కలోతు 151".

FERGUSON SYSTEM

కమాని ఇంజనీరింగ్ కార్పొరేషన్ లిమిటెడ్
కమాని చాంబర్స్, బిల్డింగ్ ఎస్టేట్, బొంబాయి

రోజు పనిని తేలికగా, తొందర్లో 8 టన్నుల బరువు వరకు రవాణా చేయగలదు, పండుగొండులు, బురద నాటు ఎత్తయిన గుట్ట మిట్టలోను, ఇతర క్లిష్ట మైన రవాణాలకు అనువుగా వుంటుంది. బర్రు తక్కువ మెత్తి కుమ్మరించుట చాలా సులువు. యిందున్న ట్రాక్టరు సీటు మీద నుండి బటన్ నొక్కగానే సరళను క్రుమ్మరించును హైడ్రాలిక్ కంట్రోలు, బ్రేకులు గూడ అమర్చబడి వున్నవి.



F.52.7(B) TL.

హ్రాజు

సి. ఐ. బి. ఎక్జిక్యూటివ్ ఇంజనియర్ హైదరాబాదు ఉత్తర్వు ప్రకారం 22 జూన్ 1952 ఆదివారము 9 గంటలకు షేఖ్ ఫైజ్ కమాన్ హాకీం మైసూర్ సాహెబు ఇంటి వద్ద నాలుగు ప్లాట్లు వేలం వేయబడును. వివరముల కరపత్రములు పంచబడినవి.

మదన్ లాల్
గవర్నమెంటు అండ్ పబ్లిక్ అక్షన్స్
సుల్తాన్ బజారు హైదరాబాదు
Khan and sons




I.A.E.C.(Hyd.) LTD.

ఐ. ఎ. ఇ. సి. (హైలి.)

సేల్స్ అండ్ సర్వీస్

లోపులబట్టి, హైదరాబాదు

అసోసియేటెడ్ ఆఫీసులు:

అహమ్మదాబాదు, బెంగుళూరు బొంబాయి, కలకత్తా, ఢిల్లీ, మద్రాసు మరియు నాగపూర్.

[VVR]

Edited, Printed and Published by N. Narotham Reddy, M.A., for the Golconda Publications Ltd., at the Commercial Press, Kachiguda, Hyd.